SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

సత్యనారాయణరావు, కొండాలి

పల్నాటి వీరచరిత్రము

ఏలూరు, 1929

Record no. 806

Satyanārāyaṇarāvu, Koḍāli

Palnāṭi vīracaritramu

Ēlūru, 1929

Record no. 806

సత్యనారాయణరావు, కొడాలి.

పల్నాటి వీరచరిత్రము / గ్రంథకర్త కొడాలి సత్యనారాయణరావు.- 1. కూర్పు.- ఏలూరు : కాసంశెట్టి శేషగిరిరావు అండ్ బ్రదర్స్, 1929.

2, 98 p. ;19 cm.

Record no. 806

Satyanārāyaṇarāvu, Koḍāli.

Palnāṭi vīracaritramu / granthakarta Koḍāli Satyanārāyaṇarāvu.- 1. kūrpu.- Ēlūru : Kāsaṃśeṭṭi Śēṣagirirāvu aṃḍ Bradars, 1929.

2, 98 p. ;19 cm.

Record no. 806

చరిత్ర

పల్నాటి వీర చరిత్ర

53

Palnati Veeracharitramu

Author:

K. Satyanarayana Rao

Publishers:

K. SESHAGIRIROW & BROS.,

Educational Publishers,

ELLORE.

1st Edition 1000 Copies.

Printed at the Sree Panduranga Press, Ellore.

1929

[Price 0-6-0.

శ్రీ రామచరిత్రము



(గవర్నమెంటువారి యంగీకారము బడసినది.)

శ్రీమద్రామాయణకథను బాలబాలికల కుపయుక్తం బగునటుల వేరొక శైలిలో శ్రీయుత కొడాలి సత్యనారాయణరావుగారు రచియించిరి. ఆంధ్రపత్రిక, కృష్ణాపత్రిక, గృహలక్ష్మి, ఆరోగ్య ప్రదర్శిని మున్నగు పత్రికలన్నియు మెచ్చుకొనినవి. అనేకులగు పండితులు యోగ్యతా పత్రికల నొసంగిరి. పాఠశాలల కనుగుణ్యమైనదని చెన్నపురి విద్యాశాఖాధికారులు గా నంగీకరించిరి.

వెల ౦—6—0 లు మాత్రమే.

వలయువారు:—

కా. శేషగిరిరావు అండు బ్రదర్సు, పుస్తక వర్తకులు పబ్లిషర్సు,

ఏలూరు. (పశ్చిమ గోదావరిజిల్లా.)

పల్నాటి వీర చరిత్రము.



గ్రంథకర్త,

కొడాలి సత్యనారాయణరావుగారు.

పబ్లిషర్సు

కానంశెట్టి శేషగిరిరావు అండ్ బ్రదర్సు,

ఏలూరు.

మొదటికూర్పు 1000 ప్రతులు.

ఏలూరు

శ్రీ పాండురంగ ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

1929

 [వెల రు 0—6—0.

అంకితము

ఈ గ్రంథరచనకుఁ బ్రోత్సాహకారకులయినట్టియు,

రామవరం గ్రామవాస్తవ్యులైనట్టియు, దయా

కలితస్వభావులయినట్టియు,

శ్రీయుత

కామినేని వేంకటరత్నం చౌదరిగారికి

భక్తియుతంబుగనీ కృతి సమర్పించుచున్నాఁడ.

ఉపోద్ఘాతము

పాఠకులారా!

నేనిదివఱలో రచియించిన గద్యకావ్యములన్నియుఁ బురాణసంబంధములైనవియే యైయున్నవి. పాఠశాలల కుపయుక్తములుగాఁగూడ నుండు నేర్పాటులతోడనే యా గ్రంథముల రచియించుటయు, వాటిలోఁ గొన్నిటిని విద్యాశాఖాధికారులు నామోదించి నన్ననుగ్రహించుటయు జరుగుటచే నాకు మఱింత ప్రోత్సాహము కలిగి చరిత్రాత్మకములైనట్టి కథలఁగూడఁ గొన్నిటిని రచియింపవలెననెడి తలంపు కలిగినది. అందుచే ముందీ పలునాటివీరచరిత్రమును నాంధ్రుల హస్తములయందుంచఁగల్గితిని. ఇదెంతవఱకుపయోగమో తెలిసికొనఁగల భారము పాఠకమహాశయులపై నిలిపితిని.

ఈ కథ 12 వ శతాబ్దములో జరుగుటయు, 14 వ శతాబ్దములోఁ గవిసార్వభౌముఁడగు శ్రీనాథునిచే ద్విపదకావ్యముగా రచియింపఁబడుటయు సకలజన విదితమే. ఆ ద్విపదకావ్యమును విద్యాశేఖర అక్కిరాజు ఉమాకాంతముగారు విపులమగు పీఠికతో ముద్రింపించి, భారతీయుల మెప్పులఁ బాత్రులైరి. కాన వారొనరించిన మహోపకృతికి మనమెల్లరము శాశ్వత కృతజ్ఞులము కాకతప్పదు.

సంఘసంస్కరణోద్దేశముల విపులముగా నెఱింగించుటం దేమి, దేశభక్తిని బ్రబోధించుటం దేమి, భక్తిజ్ఞానముల నుపదేశించుటం దేమి, నీతుల బ్రసాదించుటం దేమి వేయేల? విజ్ఞానోపార్జితములగు సకలవిషయంబులకు "విజ్ఞాన సర్వస్వము" మేటిబిరుదంబు వహింపఁగలదియు నపరభారతముగా నాంధ్రగ్రంథములలోఁ జెప్పఁదగినదియు శ్రీనాథ కవిసార్వభౌమ విరచితమగు పలునాటి వీరచరిత్రమే యని నాయుద్దేశము. అట్లగుటంజేసి దాని సారాంశములను గ్రహించి ముఖ్యములగు హాంశములతో సులభశైలితో

బాల బాలికలకుఁగూడఁ దమవిద్యాభ్యాసకాలమునందే యిట్టి యుత్తమ చారిత్రముల వశ్యపఠనీయములని రచియించితి. మదీయోద్దేశములను సముద్దేశముతో గ్రహియించి లోపముల మన్నించి తగురీతి నాదరింతురు గాక యని ప్రార్థించుచున్నాఁడ.

కృతిభర్తలగు శ్రీయుత కొమ్మినేని వేంకటరత్నచౌదరిగారే యీ గ్రంధరచన కుత్సాహకారకులు, వారి నివాసస్థలము కృష్ణామండలములోని రామవరము. నేనొకానొకప్పుడచ్చోటి కరిగినపుడు ప్రసంగవశంబున వచ్చిన యీ గ్రంధరచనవిషయమునఁ దాము శక్తివంచనలేని సహాయభూతులుగా నిలిచెదమని గావించినవాగ్దానమును నేను మఱువఁజాలక సకలభారమును వారిపైననే మోపి వారినే కృతిభర్తగాఁ జేసితి.

ప్రచురణకర్తలగు శ్రీ కొసంశెట్టి శేషగిరిరావు బ్రదర్సువారు సంవత్సరముపైనుండి నాకు సకలవిధముల పోషకులై మదీయప్రచురణముల నన్నింటినిత్వరితకాలములో వెల్లడిలోనికిఁ దెచ్చుచున్నందులకు వారికి నేను శాశ్వతకృతజ్ఞుఁడను గాకతప్పదు.

ఏలూరు,
27-2-29.

ఇట్లు విధేయుఁడు,
కొడాలి సత్యనారాయణరావు.



శ్రీరామచంద్ర.

పల్నాటివీర చరిత్రము.

ఉత్తరహిందూస్థానమున జంభనాపురమను నామాంతరమున నొప్పు బాలమాంచాపురంబును బదిరెండవ శతాబ్దములో ననుఁగురాజను నతఁడు పరిపాలించెను. ఈతఁడు కార్తవీర్యార్జునుని యేడవతరమువాఁడు. ప్రజానురంజకుఁడై ధరాపాలన మొనర్చుచు నెనలేని గౌరవఖ్యాతి నార్జించినను నీతని వంశమునకు మూలపురుషుండగు కార్తవీర్యుని పాపములు క్రమానుగతంబుగ నీతనిఁ గూడఁ బీడింపఁదొడంగుటచే నిరంతరవిచారనిమగ్నుఁడై పాపపరిహారోపాయముల నారయుచుండెను. అనేక దేవుళ్ళకు మ్రొక్కుచుండెను. కాని లాభమిసుమంతయుఁ గానరాకుండెను. కొన్నాళ్ళకొక పండితుఁడు ప్రభుసందర్శనోత్సాహియై విచ్చేసి, యీ యుదంతంబును విని "రాజా! నీవు జీడినూనె గుడ్డల ధరించి

యీరాష్ట్రమును విడచి పోవలయును. నీకుఁ గల సర్వస్వమును వెంటఁగొని పోవలయును. పరివారమంతటిని తోడ నుంచుకొనవలయును. దివ్యస్థలంబుల సందర్శించవలయును. పుణ్యనదులయందు మునుంగవలయును. మహానుభావులఁ బూజింపవలయును. ఏతీర్థమున మునింగినప్పుడా జీడినానె గుడ్డలు తెల్లవగునో యప్పుడే నీవు కృతార్థుఁడవు కాఁగలవు. అట్లొనర్చు" మని సలహా నొసంగెను. రాజీ విప్రవాక్యమూ తగాఁ గొని యాప్రకారముగనే జరిగించుచుఁ బ్రస్తుతము గుంటూరుమండలమున నున్న యమరావతి నగరముఁ జేరి కృష్ణానదియందు మునుంగఁగనే తన గుడ్డలు తెల్లఁబడుటచే పాపవిమోచనమై నందుల కెంతయు నానందించి యచ్చోటనే నిలచిపోయెను. ఆకాలమునాఁడే చందవోలురాజు తనకుమార్తెయైన మైలమదేవికి వివాహముచేయఁదలఁచి తగినవరునికై వెదకించుచుండెను. అనుఁగురాజు వివాహితుఁడుకాకుండుటచే వరాన్వేషణార్థమై యేతెంచినవిప్రులు వీని వయోరూపములఁ గూర్చి విని తమ రాజునకు నివేదించి మైలమదేవి ననుఁగు రాజున కొసంగి వివాహము చేయించిరి. చందవోలురాజు తనకుమార్తెకుపలనాటిసీమ నరణముగా నిచ్చెను. ఈపల్నాటి సీమ గుంటూరుమండలములలోనిది. సుమారు పదివందల యేబది చదరపు మైళ్ల విస్తీర్ణముకలది. పూర్వమొకప్పుడీ సీమ యాంధ్రభృత్య వంశపురాజుల కాలమునఁ బల్లవులచే

నాక్రమింపఁబడుటచేఁ బల్లవనాఁడను పేరఁ బఱఁగి కాలక్రమమునఁ బల్లనాఁడనియు, బలనాఁడనియు, బల్నాఁడనియుఁ బిలువఁబడుచున్నది. ఈపలనాటిసీమ మైలమదేవి కరణముగా రాఁబడుటచే ననుఁగు రాజు ప్రభుఁడై గురువిందలస్థలమను పేరనొప్పు గురిజాలను రాజధానిగాఁ జేసికొని పరిపాలించుచుండెను. అనుఁగురాజు మైలమదేవినే గాక వీరవిద్యాదేవి యనునామెను, భూరమాదేవియనునామెనుగూడ భార్యలుగాఁ బడసెను. ఈతనిమంత్రి దొడ్డనాయఁడు. ఇతండు రేచెర్ల వంశోద్భవుండు. బేతినాయని కుమారుఁడు. అనుగురాజు ముగ్గురిని భార్యలుగాఁ బడసినను జాలకాలము వారికి సంతానము కలుగలేదు. అందుచే దొడ్డనాయని కుమారుఁడగు పెద్దనాయని బెంచుకొని యాతనికి వివాహముచేయ సంకల్పించుకొన నాతండు శూద్రుఁడగుటం జేసి క్షత్రియులెవ్వరును బిల్ల నీయరైరి. అందుచేఁ జాలకాల మూరకుండవలసి వచ్చెను. తుదకొక బ్రాహ్మణుని సలహానుసరించి యనుఁగురాజు తానుపెద్దనాయని బెంచుకొనినసంగతిని మఱుఁగుపరచి కృష్ణ గంధర్వుఁడను వాని కుమార్తెయగు ముత్తలాంబను భార్యగాఁ జేసి యత్తవారింటనే వానిని దిగవిడచి నిజరాజధానికి మఱలివచ్చెను. పెద్దనాయని చరిత్రములో మనకుఁ గావలసిన దింతవరకే గాన వానివిషయ మింతతో విరమింతము.

పెద్దనాయని వివాహానంతర మనుఁగురాజున కేడుగురు పుత్రులు కలిగిరి. మైలమ దేవికొక్కఁడే కుమారుఁడు.

వీనిపేరు నలగామరాజు. ఇతనినే వీరకామేంద్రుఁడని కూడ పిలచెదరు. వీరవిద్యాదేవికి ముగ్గురుకుమాళ్లు. పెదమల్లదేవుఁడనియుఁ బినమల్లదేవుఁడనియుఁ బాలమల్లదేవుఁడనియుఁ వీరిని బిలుచుచుండెడివారు. కామరాజు, నరసింగరాజు, ఘట్టిరాజను వీరుముగ్గురు భూరమాదేవి కుమాళ్లు.

౨

చిట్టిగామాలపాడను గ్రామమొండు గలదు. ఆగ్రామమునఁ జౌదరి రామిరెడ్డియను నొక పెద్ద రైతుకలఁడు. అతడు తన పొలమునం దొకనాఁడు పని చేసికొనుచుండఁగా నాచేరువనేగల యొక కంచెనుండి శిశురోదనము వినవచ్చెను. ఆయాక్రందన మాలించి రామిరెడ్డి యచ్చోటికిఁ జని చూడ నాడశిశువు పొదనడుమఁబడి యేడ్చుచుండెను. అతండా శిశువును జేతఁగొని "ఆహా కాలమహిమ! స్త్రీలెంత కేని సాహసురాండ్రుగదా! పున్నమ జాబిల్లిని దిరస్కరించు కళకాంతులుగల యీశిశువును జూచినఁ గటికకిరాతకునకేనియు గర్భనిర్భేదక మగునే! అట్టియెడ నవమాసములు మోసి కనిన తల్లికేలఁ గరుణలేకపోయెనో? చిదిపినఁ బాలుగారు యీ చెక్కిళ్లుగల శిశువునిచ్చోఁ బారవేసి పోవుట కాయమ్మకెటుల చేతులువచ్చెనో? ఈ దురంతకార్యము నెవ్వరోయొక వితంతువుచేసియుండవలయును. కామబాధనుసహింపఁజాలని యీ పరమకిరాతకురాలిట్టి ఘోరకార్యమున కొడిఁగట్టుకొను

టకంటె మఱియొక మగనిఁగట్టికొని తనజీవితమును గడుపుకొనరాదా? సంఘదోషమనిభయముకాఁబోలు! బహిష్కారమగునని వడఁకు కాఁబోలు! ఇట్టి దుష్కృత్యమునకుఁ బాల్పడిన యీమె చారిత్రమునకుఁ బూర్వాచారపరాయణులగు వారు చంకలఁ గొట్టెదరో లేకఁ గన్నీటిధారలఁ గార్చెదరో" అని తనలోఁ దా వితర్కించుకొనుచు నంతలోఁ దనయాలోచనమున నేమైనఁబొరపాటు కలదేమో యని సందేహించి "అయ్యో! దూరాలోచనములేక నేనిట్లు తలంచుట భావ్యమగునా? ధనాశావేశులై యేరైనఁ జోరులీ శిశువును జౌర్యముగావించియుందురు. పాపమీ శిశువును గానకఁ దల్లి యెంతగా దురపిల్లుచున్నదోగదా! ఎవ్వరి శిశువని కొనిపోయి యీయఁగలను? కానిమ్ము. పిల్లలులేనివాఁడను. నేనే పెంచుకొందు నీశిశువు" ననుచుఁ గొంతదూరము నడచినంతనే యీపొలమునందే మఱియొకచోటఁ గొంతధనములభించెను. "నాయూహలందుఁబొరపాటేమియునులేదు. చోరులొనర్చిన కృత్యముగాదు. కన్నతల్లియే యిట్టి కట్టడికార్యమున కొడిఁగట్టికొనినది. నాయట్టి నిరుపేద లెవ్వరైనఁజూచిన నీశిశువునెటులఁ గాపాడఁ గలరాయను కనికరముచే నీద్రవ్యమునుగూడ బారవేసివెళ్ళినది. ఆతల్లి యెవరోగాని దుర్నయమునకు వెఱవకున్నను, లోకాపవాదమునకు వెఱచినను యించుక జాలిగుండెగలదియే యని యనుకొనవచ్చు" ననుకొని సంతో

షముతో నాద్రవ్యమునుగూడ చేతఁగొనిరయంబున గృహంబునకరిగె. శిశువును, ధనమును భార్యకొసంగెను. పాపము ఆగృహస్థుని దారిద్ర్యము నాటితో విచ్ఛిన్నమైనది. అతనిభార్యయు నాతఁడును గూడ నాద్రవ్యమును వృథా వెచ్చింపక నూరివారికందఱ కప్పులనొసంగుచు వడ్డీలఁ బెంచుచు నా యాదాయముతో నీశిశువును గడుగారాబముతోఁ బెంచుచుండిరి. ఈ శిశువునే వారి యాస్తికంతకుత్తరవారసురాలిని గావించిరి. ఈ శిశువునకు నాగమ్మ యని పేరు పెట్టిరి. నాగమ్మ వారి పోషణమునఁ బెఱుఁగుచుఁ గ్రమక్రమాభివృద్ధిఁ జెందినది. యుక్తవయస్సు వచ్చినది. రామిరెడ్డి తగిన వరునిఁ గొనివచ్చి యత్యంత వైభవముతో నాగమ్మకు వివాహముఁ జేసెను. కాని యేమిలాభము? పెండ్లిపందిళ్ళయిన నూడఁదీయకమునుపే, మధుపర్కముల పసుపురంగింకను బోకమునుపే యా వరుఁడు మృత్యువువాతఁ బడియెను. అల్లుని మృతివార్త నాలించి రామిరెడ్డియు, వాని భార్యయు దరిలేని దుఃఖసాగరమున మునిఁగి క్రమక్రమముగాఁ గృశించి కొన్నినాళ్ళకు వారును మరణించిరి. నాగమ్మ తనకుసంభవించినదుర్గతినిగూర్చి నిరంతరవిచారాక్రాంతయయ్యెను, గ్రమక్రమముగా నా విచారమును మరచిపోయి వారసత్వరూపకముగా సంక్రమించిన ద్రవ్యమును నానావిధములుగ నా యూర నుపయోగించి యూరివారినందఱిని దన

యాత్మశక్తివలనవశముఁగావించుకొని, చిట్టిగామాలపాడునకు నాయకురాలయ్యెను. ఈ నాయకురాలను బిరుదనామమే నానాట నానోట నానోటఁబడి క్రమముగా సార్థకనామమయ్యెను. ఈమె శక్తి యెట్టిదియోగాని సాధనాంతరములచే నలఁగురాజునకును దొడ్డనాయునికిని బరస్పర విరోధములఁ గల్పించి విజయురాలైనది. దొడ్డనాయఁడామెమాటల విశ్వసించినాఁడు. అనఁగురాజుయొక్క కొలువు నసహ్యించినాఁడు. తన యుద్యోగమును రెండవకుమారుఁడైన బ్రహ్మనాయుని కర్పించినాఁడు. తాను కొలువునుండి విముక్తుఁడైనాఁడు.

3

ఇప్పుడు మనము బ్రహ్మనాయని వృత్తాంతమును గూర్చి యించుక తెలిసికొనవలసియున్నది. ఈతఁడు దొడ్డనాయని రెండవకుమారుఁడని పై ప్రకరణమునఁ దెలిసికొంటిమి. దొడ్డనాయని భార్య పేరు శీలమ్మ. శీలమ్మయందు దొడ్డనాయని కేవురు పుత్రులుదయించిరి. అందఁ బెద్దవాఁడు పెద్దనాయఁడు. సూరినీడు మూఁడవవాఁడు. నాలుగవవాఁడు పేర్నీఁడు. మల్లినీఁడైదవవాఁడు. పెద్దనాయనికి బాదన్న యను మఱియొక పేరుఁగూడ కలదు. ఈతఁడు పేరుఁగన్న గుఱ్ఱపురౌతు. బ్రహ్మనాయఁడు రాజనీతిధురంధరుఁడు. ఈతఁడు మంత్రిపదవి స్వీకరించిననాటికి ఆత్మశ్లాఘపరాయణుఁడనియుఁ దన యధికారప్రాబల్యమును విజృం

భింపఁజేయుటకై ప్రభువరుండగు నన్నఁగురాజును, నిజజనకుం
డగు దొడ్డనాయని జంపించినటులొక దుర్వాదంతి కలదుగాని
దాని యాదార్థ్యమును సరియగు నాధారములు లభించు
నటకు నిర్ధరించుటకు వీలులేదని చరిత్రకారులే దెలుపు
చున్నారు. ఏది యెట్లయిననేమి? బ్రహ్మనాయఁడు మంత్రి
యైన కొలఁది దినంబులకే యనుఁగురాజును, దొడ్డనాయఁ
డును కాలధర్మమందిరి. అనుఁగురాజు తన ప్రాణవాయువుల
విడచునాఁడు తన కుమారులను బ్రహ్మనాయనికప్పగించి
జాగరూకతతోఁ గాపాడుమని చెప్పెను. అందుచేఁ దన తేని
యాన శిరసావహించి బ్రహ్మనాయఁడు జ్యేష్ఠుఁడగు నల
గామరాజును బలనాటిసీమకుఁ బ్రభునిగాఁజేసి రాజ్యచక్ర
మును నడపించుచుండెను. బ్రహ్మనాయని పరిపాలనాసౌష్టవ
మున రాజకీయవ్యవహారములందెట్టి కళంకమును గలుగకుం
డెను. ఈతని యప్రతిమాన రాజనీతి నాగమ్మకుఁ గంటకింప
య్యెను. బ్రహ్మనాయని కెట్లయిన వంచనముఁ గూర్పవలయు
నని సంకల్పించుకొనెను. తన యాత్మశక్తివలన నలగామునిఁ
దన చేతిలోని కీలుబొమ్మనుగాఁ జేసికొని యాడించవలయు
నని నిశ్చయించుకొనెను. తగిన సమయము కొఱకు నిరీక్షించి
యుండెను. ఇట్లుండ నొకనాఁడు నలగామరాజు పరివారసహి
తుఁడై సమీపారణ్యమునకు వేట విహారార్థమై వెడలెను.
నాయకురాలీయుదంత మాలించి దారి మధ్యంబునఁ జలువ

పందిళుల వేయించి, స్నానార్హమైన యుష్ణోదకమును, పానా
ర్హమైన శుద్ధోదకమును, రుచికరంబులగు వంటకంబులను
సిద్ధపరిపించి రాజురాకకై వేచియుండెను. ఇంతలో నలగా
ముండు తనవేట ముగించుకొని, భరింపశక్యముగాని తమకం
బునదప్పిఁగొని విశ్రమింప నర్హంబగు స్థలంబు కొఱకై వెదకి
కొనుచు వచ్చుచుండ నాగాంబచూచినది. ఎదురుగా వెళ్ళి
నది. సగౌరవముగా నాహ్వానించి తీసికొనివచ్చినది. సమ
యార్హసత్కారములచేత నాతని శ్రమఁబాపినది. ఆమెయొన
ర్చిన యేర్పాటుల కాతఁడానందించి "ఆహా! ఈమెయొనర్చిన
యేర్పాటుల యెదుట నిలువఁజాలక దమకమంతయు
నేమూల దాగికొనినదో! ఈతావంతయు భూలోకస్వర్గమని
పించుకొని నన్ను మోదవారాన్నిధిని ముంచివైచుచున్న
దిగదా!" యనిసంబరపడుచు నాగాంబను నెంతగనో మెచ్చు
కొనుచుండెను. ఈతని ముఖలక్షణంబుల నాగాంబ గ్రహించి
నది. అదే తగినసమయమని యుప్పొంగారెనది. వినమ్రురాలై
చేతులుజోడించినది. "కొన్నిఘడియలు ప్రభుత్వము సేయవల
యునని మనసుపుట్టినది. మీయనుగ్రహమునకుఁ బాత్రురాల
నైతినేనిసంతసించెద" నని విన్నవించుకొన్నది. అట్టియుపచా
రములనందిన యాతఁడామెకోరికెను దిరస్కరింపఁగలఁడా! వెం
టనే "నాగాంబికా! తీవ్రచండాతపంబు ననుబాధింపఁ దొ
డంగ; దాహమునకెంతయో పరితాపపడఁగఁ జల్లని నీడనిచ్చి,

యింతనీరంబొసంగి ప్రాణదాన మొనర్చిన నీయట్టిమహోపకారిణి యొక్కకోరికె నిరాదరింపఁగలనా! అయ్యది నాకు భారమగునా? నీయిష్టానుసారముగ బుద్ధిపుట్టినప్పుడట్టులనే నీకోరికె నెరవేర్చుకొనవచ్చు" నని సమాధాన మొసంగి యామెపొగడ్తలకుఁ బాత్రుఁడై నిజరాజధాని కరిగెను. కొంతకాలమునకు నాయకురాలు గురిజాలకువచ్చి వరవాగ్దానమును జెల్లింపుమని యర్థింప నాతఁడనుమానింపకఁ దత్క్షణమే సింహాసనమొసంగెను. నాయకురాలు సింహాసనాసీనురాలైనది. పరివారమును బిలచినది. గ్రామములనన్నిఁటినికొల్లఁగొట్టి ధనరాసులనుగొని తెమ్మని యుత్తరువొసంగినది. ప్రభ్వీపదవియందున్న నామెయాజ్ఞను జవదాటఁగల వారెవ్వరు? వెంటనే పరిజనము పరుగుపరుగున వెడలి ప్రభ్వియాజ్ఞను నిర్వహించుకొని వచ్చి యామెమెప్పులకుఁ బాత్రులైరి. ఆమెయా ధనముతో నలగామ రాజునకుఁ బాదపూజ చేసినది. వినయవిధేయతలుట్టిపడునట్లుగా "మహాప్రభూ! ఇట్లొనర్చుట యేప్రభులక్షణము. పరిపాలనాభివృద్ధిఁ గోరువారాచరించవలసిన విధానమునివ్వి. అంతియేగాని యాత్మలాభపరాయణుఁడై యతిశయంబున మెలంగు బ్రహ్మనాయని నమ్మియా మీరీపరిపాలన మొనర్చుట? లంచములకాసఁజెంది ప్రభుత్వాదాయమును సన్నగిలఁజేయుచున్నవాని చేతిలో బొమ్మవైయుండుట భావ్య మగునా? ఆతండు పయో

ముఖవిషకుంభము వంటివాఁడు. ఇటులనే మరికొన్ని దినంబులాతనితో గడిపితిరయేని సర్వశూన్యమొనరింపఁ గలండు. కపటవినయంబుల నటియించి కడకు మీప్రాణములఁ గూడ హరియింపఁగలప్రజ్ఞగలవాఁడు. ఇదిఇట్లుండనిండు. తమ సవతి తమ్ములరగు పెదమల్లదేవాదులఁ బురిఁగొల్పి మీపైఁ గత్తిఁ గట్టింప నుద్యమించుచున్నటుల నేను రహస్యముగ వినుచున్నదానను. మీయాజ్ఞయైనచోఁ, గొలఁదికాలము నాకు సర్వాధికారమును బ్రసాదించినచో, మంచిగనో చెడ్డగనో నేనొనర్చు కార్యములను మీరుసమ్మతించినచో మీకెట్టి ప్రమాదములు వాటిల్లకుండ నేను జూచెద" నని బ్రహ్మనాయనిపై ద్వేషపూరితవాక్యములనెన్నిఁటినో నేకరువెట్టి తనశక్తివలన నాతనియనుగ్రహమును సంపాదించఁగలిగెను. నలగాముఁడిప్పుడు పూర్తిగా నాయకురాలి మాయావ్యూహమునఁ జిక్కినాఁడు. దుర్భరసూర్యాతపంబునకుఁజిక్కి యింతనీడకొఱకల్లాడినప్పుడు, మిక్కుటమగు దాహబాధకులోనై గ్రుక్కెడు నీరంబెక్కడ లభించునాయని పరితాపపడినపుడు, యీరెండుబాధలచే నసువులబాయవలసినంత దుర్గతి పట్టినప్పుడు తన శ్రేయంబును గోరి ప్రాణంబులఁగాపాడిననాగాంబ యసత్యములుపల్కునా యని నమ్మినాఁడు. బ్రహ్మనాయని నిష్కారణముగా ద్వేషింపవలసిన యవసరము నాగాంబకు లేదని విశ్వసించినాఁడు. ఆయమ్మకుసర్వాధికార మొసంగినాఁడు. చేతిలోనిగీలు

బొమ్మరాయైనాఁడు. ప్రభుని యాజ్ఞఁ గైకొనిననాఁటఁగోలె నాగాంబ పెదమల్లదేవాదుల నెట్టులేని మట్టుఁబెట్టవలయునని యాలోచించుచున్నది. అందులకై వలయు సన్నాహములఁ జేయుచున్నది. తనకుఁ జేదోడు వాదోడుగాఁ గలవారలకొఱకన్వేషించుచున్నది. తలపెట్టిన కార్యము సామాన్యమైనది కాకపోవుటచేఁ బ్రతివారితోడ నాలోచింప నామెకు వీలుచిక్కకున్నది. ఆమె పన్నుగడ మాత్రము కొద్దిగా బహిరంగమై బ్రహ్మనాయని తల్లియగు శీలమ్మకు తెలిసినది. తత్తఱలుపాటందినది. సాధనాంతరములచే వీరవిద్యాదేవిసుతులను దనయింటికిఁ జేర్చినది. నాగాంబయొక్క కుట్రాలోచనముల బ్రహ్మనాయనికెఱుకపరచుచు నీ బాలుర నాతని వశముచేసినది. బ్రహ్మనాయఁడు తనతో నలగామఁ డెప్పటియట్లజనువుగా మాటలాడకుండుటచేతను, బ్రతివిషయమునందును నాగాంబ యాలోచనముఁ గోరుచుండుటచేతను వారి ప్రయత్నములు వాస్తవములై యుండునని నమ్మినాఁడు. ఇఁక నా బాలురగురిజాలయందుంచుటందతనికిష్టములేదు. తగినసమయమును జూచి నలగాముని సందర్శించి "నృపా! పెదమల్లదేవాదులు నీకు సవతితమ్ములు. వారలపై నీకెంతగాఁ బ్రేముడియున్నను సవతిప్రేమగానే లోకులుతలంతురు కాని యన్యథా నూహింపరుగదా! అట్టియపకీర్తినొందకుండ వేయేండ్లకేని వేఱుతప్పదను లోకోక్తిననుసరించి యిప్పుడే వారికీసీమయందుఁ గొంత

భాగంబొసంగిన వారిపొట్టలవారే గడపుకొనెదరు. మీతండ్రిగారి యాజ్ఞననుసరించి యందలి భాగోగులఁ జూడవలసిన బాధ్యతనాపైనుండుటచేనాకుఁ దోఁచినయాలోచనముఁ జెప్పితిని. పిదప మీ చిత్త" మని విన్నవింప నాతండు నాగాంబ సలహాఁ గైకొని, బ్రహ్మనాయని యాలోచనమునకు సమ్మతించి రాజ్యంబునఁ గ్రమమగు భాగము నొసంగి వారికి బాసటగా బ్రహ్మనాయనినే యుండుమని నియోగించెను. బ్రహ్మనాయనిపీడ వదలించుకొనుటయే మేలుగా నున్నదని నాగాంబయు, నామె మూలమున నలగాముండును సంతసించిరి. నలగాముండు నాగాంబయొక్క మాయలకుఁ జిక్కియున్నను బద్ధవాఁడను విశ్వాసముచేఁ గాఁబోలు నేమియు ననఁజాలక బ్రహ్మనాయని మర్యాదగా సాగనంపెను. బ్రహ్మనాయనిపైఁ గల్గిన ప్రోత్సాహయుతద్వేషమాతఁడు లోలోననే యడఁచుకొనెను. రాజ్యవిభాగమైనతోడనే బ్రహ్మనాయఁడు నలగాముని సెలవుఁబొంది వీరవిద్యాదేవి సుతులను వెంటఁబెట్టుకొనిపోయి చంద్రవంక యను నేటియొడ్డున విడిసి యచ్చటనే మాచర్ల యను పేర నొక పురంబుఁ గట్టించి పెదమల్లదేవుని ప్రభునిగాఁ జేసి యాతండు బాలుండగుటచేఁ దానే ప్రతినిధిగా రాజ్యపరిపాలన మొనర్చుచుండెను.

౪

అమాత్యశేఖరుఁడగు బ్రహ్మనాయుఁడు గురిజాలను విడిచినపిమ్మట నలగామరాజునకు మంత్రి యేడి ? ఏయుద్యోగమునకాసఁజెంది యంతలేసి వాక్యంబులతోఁ బ్రభున కీర్ష్య జనింపఁజేసినదో, యెట్టిలాభమందఁగోరి ప్రభునిపై దయారసమును గ్రుమ్మరించినదో, యే వాంఛతో ధనరాసులఁ గ్రుమ్మరించి ప్రభునకుఁ బాదపూజ సలిపినదో, అట్టి మంత్రిపదవిని మఱియొకరికిచ్చుచుండ నాగమ్మ యూరకుండఁగలదా ? ఆమెమాట యనిన వేదవాక్యముగాఁ బరిగణించు నలగాముఁడా యుద్యోగము నొరులకీయఁగలఁడా ? ఈ రెండును నసంభవములే.

నాగాంబకోరికె ఫలించినది. మంత్రిణియైనది. సర్వాధికారమును వహించినది. తన యాత్మశక్తిని విజృంభింపఁజేసినది. మిగత వ్యవహారములెట్లున్నను యామె కార్యక్రమసూచికలో బ్రహ్మనాయుని వంచించుట ప్రధానమైనదగుటచే నహర్నిశలును దన్మార్గాన్వేషణమునందే తమ మనంబును ద్రిప్పెను. నిద్రాహారములుగూడ నామెకు రుచించుటలేదు. అంతటి మహోన్నతపదవి లభించినది గదా యని తృప్తికూడలేదు. తన యత్నమును విఫలపరచి, పెదమల్లదేవాదుల సంరక్షింప నడుముఁ గట్టుకొనిన బ్రహ్మనాయుని మరణవార్త వినుదాక నామె కక్షనుండి విడివడఁజాలదు.

మొండిపట్టు పట్టినది. ఈ పట్టుదలను రెండు భాగములుగ నొనర్చినది. కొంతభాగము బహిర్గతార్హమైనదిగా నిశ్చయించినది. మిగతభాగము గుప్తార్హమైనదిగా నెంచి హృదయస్థము గావించుకొన్నది. అందుచేఁ దన మనోభిప్రాయముల నర్హమయినంతవఱకే ప్రభుచెవిని వేయుట కామె సంకల్పించుకొనినది. వంచనోద్యోగమున విజయలక్ష్మి నార్జించుటకై దేవుళ్ళకు మ్రొక్కుట, సోదెలు, జపములు, తపములు సాగించుచున్నది. ధనాశావేశులరగు వారు ముఖప్రీతికరములగు సమాధానముల నొసంగి యామె మెప్పులనంది పసదనంబులఁ గైకొని పోవసాగిరి.

అంతటితోఁగూడ తృప్తినందలేదు. గూఢచారులపై గూఢచారుల నేర్పాటు చేసినది. ఏ క్షణికమునకాక్షణికము మాచర్లవృత్తాంతములు తెలియుచున్నఁగాని యామెకు సంతోషములేదు. ఇచ్చట మాచర్లలోనో బ్రహ్మనాయని పరిపాలనము ప్రజానురంజకమై దినదినాభివృద్ధిఁ గాంచుచున్నది. వీరి పరిస్థితులెట్లున్నవో గూఢచారులవలన గ్రహించి, వారి యున్నతస్థితి కోర్వఁజాలక నడవిజాతులవారగు చెంచులను, గోయలను రప్పించి వారికి ద్రవ్యాశఁ గల్పించి మాచర్ల పట్టణమును బూర్తిగాఁ దోఁచికొని రమ్మని యుత్తరువొసంగి పంపినది.

౫

మాలకనుమదాసనువాఁడు తెప్పలినాయని కుమారుఁడు. వీని తల్లి పెమ్మసాని. ఒకనాఁడు పెమ్మసాని నీరంబుఁ దెచ్చికొనుచు బ్రహ్మనాయని రూపరేఖావిలాసంబులఁ దిలకించి వానిని భ్రమించుటచేఁ నామె గర్భవతియై యాతనిఁ గనెనఁట. అందుచే నీతని బ్రహ్మనాయని వరమునఁ బుట్టినవాఁడని చెప్పెదరఁట. అంతమాత్రముచే మనము బ్రహ్మనాయని మఱొకవిధంబుగఁ దలంపరాదు. ఆతండు నిష్కళంకమనస్కుఁడు. వైష్ణవభక్తాగ్రేసరుఁడు.

ఆ దినంబులలో శైవమతము నలుప్రక్కల విజృంభించి యుండుటచే నతండు తన శక్తిసామర్థ్యముల వినియోగించి చాలమందిని వైష్ణవమతస్థులఁ గావించెను. "ఆతండు సంఘసంస్కరణాభిలాషి. కులవిచక్షణములఁ బాటించువాఁడు కాఁ"డని చరిత్రకారులు వేనోళ్ళఁబొగడుచున్నారు. కనమదాసుఁడును విష్ణుభక్తుఁడే. బ్రహ్మనాయనిమాటయనిన నాతనికి వేదవాక్యమే. ఆతని యాజ్ఞను జవదాటువాఁడుకాడు. తన కాలమునంతను బ్రహ్మనాయనిసాన్నిధ్యమునందే గడుపుచుండెడివాఁడు.

ఆతఁడొకనాఁడేదియో పనిమీద మాచర్లపురివెలుపలకు వచ్చెను. అచ్చటనే నాయకురాలిచేఁ బంపఁబడిన

యడవిజాతులవారెదురైరి. వారి ప్రసంగమూలమున వారి యుద్యమమును గ్రహించి తన యసమానబాహుబలంబును వినియోగపరచి దోపిడికాండ్ర శరణాగతులఁ గావించుటయే గాక, వారి వీపులపై నిసుకబస్తాలను గట్టించి యాలమందల లీలఁ దోలికొనుచు గురిజాలఁ బ్రవేశించెను. నాయకురాలీ యుదంతంబు నెఱింగి, స్వయముగావచ్చి కనుమనాయునకనేక విధంబులఁ దూలనాఁడెను. ఆమె ప్రలాపంబులాతని కాగ్రహముఁ గల్గించినవి. వెంటనే చేతనున్న ఖడ్గంబును బైకినెత్తి యామెపై కుఱికెను. పాపము నాయకురాలి యవస్థ వర్ణింప శక్యముగాకున్నది. పలుతిప్పలుపడి యాతని బారినుండి తప్పించుకొని యంతఃపురంబునకుఁ బరువెత్తెననిమాత్రము వచించెదము.

అనునిమేషంబును వెన్నాడియుండు కనుమదాసు కొన్ని దినంబులనుండి కాన్పింపకుండుటచే బ్రహ్మనాయని హృదయమున నాందోళనముదయించెను. వాని యునికిని గూర్చి ప్రతివానిని విచారింపఁ దొడంగెను. అందఱును మాకుఁ దెలియదనువారే. పురమునందంతటను నాతనిగూర్చి యనుమానముదయించినది. ఆతని వియోగము బ్రహ్మనాయనికి దుర్భరముగా నుండుటచే నాతని జాడ నెఱుంగఁగోరి స్వయముగా బయలుదేరెను. బ్రహ్మనాయఁడు శత్రులపైననే యనుమానముంచికొనినాఁడు. తన సంకల్ప

మును హృదయమునందే గుప్తపరచినాఁడు చాలకాలము వీరిని పోషించిన నలగామునొకసారి దర్శింపకున్న బాగుండదను మిషఁగల్పించినాఁడు. నాయకురాలు గూఢచారులవలన బ్రహ్మనాయునిరాకను గూర్చి విన్నది. అతనిప్రాణమునకు హానివాటిల్లఁగల యేర్పాటుల నెన్నిఁటినో చేయించినది. కాని యామె కోరికె నెరవేరలేదు.

బ్రహ్మనాయఁడును సురక్షితముగా గురిజాలఁబ్రవేశించి నలగామరాజుచే గౌరవింపఁబడెను. ప్రభునకతిథియయ్యెను. అప్పుడుఁగూడనాయకురాలుయేమఱకవంచనోద్యోగమునందే యప్రమత్తురాలైయుండెను. పసదనంబున కాసఁబెట్టి విషప్రయోగముఁజేయించెను. అదికూడనిష్ప్రయోజనమయ్యెను. అదృష్టవశత్తుగా నాఁడే మకరసంక్రాంతిపండుగ. ఇప్పటి యాచారములననుసరించి కోడిపందెము లప్పుడునుగలవు. నాయకురాలు రాజమందిరావరణంబునఁ గోడిపందెముల నాడించుచున్నది. భోజనానంతరమున నలగామాదులు బ్రహ్మనాయనిఁగూడి వెలుపలికి వచ్చుచు నచ్చోట జరుగుచున్న యా ప్రదర్శనమును గుతూహలముతో వీక్షించుచుండిరి. నాయకురాలు వీరినిజూచినది. ఊరకుంటకామె మనంబొప్పలేదు. ఆటమధ్యమున నప్పుడప్పుడు జయమందినకోడి రాజునకుఁజెందుననియు నోడినకోడి బ్రహ్మనాయునిదనియు నల్లసప్పు మాటల నుపయోగించుచుండెను. ఆమె యీర్ష్యా

భావమును బ్రహ్మనాయఁడు పూర్తిగా గ్రహింపఁగల్గెను. కాని యసమయమగుటచే మిన్నకుండవలసిన వాఁడయ్యెను. అతండు శాంతించినకొలందియు నామె ప్రలాపములను విజృంభింపఁజేయుచునే యున్నది. ఆమె యార్భాటములు, పోటుమాటలాతనిహృదయంబునుగలఁచివైచుటచేలోలోననామెను దూషించుచునామెకుఁ బ్రతీకార మొసర్పఁదగిన సమయముకొఱకు నిరీక్షించి యుండెను. కాని దైవవశంబున నాయకురాలు బ్రహ్మనాయని పేరుఁ దలపెట్టినప్పుడెల్ల నాతని పేరుతోఁ బిలువఁబడిన కోళ్లన్నియు నదివర కోడుగతియందున్నను వెంటనే జవసత్త్వంబులు గలవై రాజుకోళ్లని హెచ్చరించుచుండినవాటినిఁ దుదముట్టించుచుండెను.

తనయాట సాగకుండెనుగదా యన్న విచారముకలిగి యావిచారమును నడఁగద్రొక్కికొనుచు రోషభీషణంబులగు భాషణంబులతో " బ్రహ్మనాయఁడా! అంతమాత్రమునకే సంతసించుచుంటివిక్కాఁబోలు. ఏది! చూతము. నాతోడికోడిపందెము వేయవలసిన" దని కయ్యమునకుఁ గాలుద్రవ్వెను. తన యుద్యమమునకు సమయము లభించెనుగదా యనిగ్రహియించి వల్లెయని సమ్మతించెను.

రాజమందిర[illegible] ఇరుపక్షములవారికిని గోడిపుంజులను సిద్ధపరచిరి. అంతనాయకురాలు " ఊరకఁ గోడిపందెము వైచుటకాదు. మనమేదేని నొ

సమయము నిర్ణయించుకొనవలయును. తగినవారిని మధ్యవర్తిగా నిలుపుకొనవలయును. మననిర్ణయమును వ్రాతపూర్వకముగా నుంచుకొనవలయును. అందుపైఁ జేవ్రాళ్లు చేయవలయు" ననియె. అందులకునాతండు సమ్మతించెను. ఎవ్వరికోడి యోడిపోవునో వారు కృష్ణానదిని దాటి యేడువత్సరములు ప్రవాసమునడపి యనంతరమున సరియగు నధికారమును బొంది రాజ్యములో నడుగుపెట్టవలయునని నిర్ణయము జరిగినది. గొల్లకులజుఁడగు బాలగోపన్న యనునాతని మధ్యవర్తిగా నేరికొనిరి. సమాధానపు పత్రమును వ్రాయించుకొనిరి. ఉభయపక్షములవారును సంతకములఁ బెట్టిరి.

కోళ్లు రణరంగమునకు విడువఁ బడియెను. ప్రజలు తండోపతండములుగా గుమిఁగూడి యత్యుత్సాహముతో కుక్కుటద్యూతప్రదర్శనోత్సవమును దిలకించుచుండిరి. బ్రహ్మనాయని కోడి నాయకురాలి కోడిని ముప్పుతిప్పలు బెట్టుచుండెను. ఆమెకుఁ బరాజయము సిద్ధమయ్యెను. ఆజాడఁ గనిపెట్టినది నాయకురాలు. పరాభవానలంబును భరించుట దుర్భరమగునని నిశ్చయించుకొని మరియొక పుంజును రహస్యముగాఁ దెప్పించి మాయోపాయ ప్రయోగమున బ్రహ్మనాయని పుంజును జంపించెను. మధ్యవర్తిగా నిలచి బాలగోపన్న నాయఁడీప్రవర్తనమును గనిపెట్టి రోషభీషణాకారుఁడై నాయకురాలిపై కురికెను. తనశౌర్యధైర్యసాహ

సంబులఁ బ్రకటించెను. కాని విధియననుకూలుఁడైనందునఁ జివరకు మువ్వల భీమన్న వలనఁ జంపఁ బడియెను.

బ్రహ్మనాయఁడు సాధారణుఁడా? వైష్ణవభక్తిపరాయణుండు. మంత్రప్రభావముఁ గలవాఁడు. ఈసంగతి కనుమదాసుఁడెఱుఁగును. కావుననే తోడనే బాలగోపన్న శిరంబును దెచ్చి బ్రహ్మనాయనిముందు నిలిపెను. ఆతండు తన మంత్రప్రాబల్యముచేత గోపన్నను బునర్జీవితుని గావించెను. బ్రహ్మనాయనిశక్తి యందఱకాశ్చర్యము జనింపఁజేసెను.

నాయకురాలొనర్చిన చర్య న్యాయవిరుద్ధమయ్యెను. బ్రహ్మనాయఁడు నియమబద్ధుఁడై ప్రవాసదీక్ష సలుపుటకే సంకల్పించుకొనెను. వాని యుద్యమము నెవ్వరును వారింపఁ జాలరైరి. పునర్జీవితుఁడైన బాలగోపన్న కక్కడనే ప్రతినిధిపత్రము నొసంగి వానిని వెంటఁగైకొని మాచర్లకుఁ జని యచ్చో గోపన్నను నిలిపి తన ప్రభుండగు మలిదేవాదులతోఁ గలిసి ప్రవాసమునకు బయలుదేరి యేలేశ్వరమను గ్రామమునొద్ద కృష్ణనుదాటి యరణ్యంబుల సంచరించుచు నచ్చోట మందాడి యను పేర నొక గ్రామమును గట్టించి తన యనుచరులలో లంకన్న యను వానిని సేనాధిపతిగా నొనర్చి యందు వసించుచుండెను.

౬

ఈ వృత్తాంతముల నన్నిఁటి నిట్లుంచి ముందు మన కథకు ప్రధానుఁడై రాఁగల నొకని వృత్తాంతమును గూర్చి కొంత తెలిసికొందము. వాని పేరు బాలుఁడు. వానినే బాలనాయకుఁడనియు, బాలచంద్రుఁడనియుఁ జరిత్రకారులు వాడిరి. ఈతండు బ్రహ్మనాయని పుత్రుండు. వీని తల్లి పేరైతాంబ. ఈమెను యీడెమ్మ యని కూడ పిలతురు. దొడ్డనాయని పుత్రులేవురిలో సంతానముఁగలవాఁడీతఁడే. బాలనాయకునకు అనపోతను బ్రాహ్మణబాలుండును, దోర్నీఁడను వెలమబాలుండును, జందన్న యను చాకలికుర్రవాఁడును, తేరుకాఁడను కుమ్మరపిన్నవాఁడును, చందుఁడను కమసాలిబుడుతఁడును, మంచన్న యను మంగలిపాపఁడును, మిత్రులైయుండిరి. వీరారుగురును వీరి తల్లులకు విష్ణువరప్రసాదమున జనియించినవారే. బాలనాయకుఁడీ యార్గురు పిల్లవాండ్రతోఁ గూడి యాడుకొనుచుండెడివాఁడు.

బాలనాయని జననకాలఘడియలు మంచివిగాకుంటచే వానిని జంపుట కుత్తరువొసంగి బ్రహ్మనాయఁడు కనుమదానుని వశముఁ గావించెను. కాని యాతండా దుర్ణయమున కొడంబడఁజాలక బ్రహ్మనాయని తమ్ముఁడైన పేర్నిని వశముఁజేసెను. అన్నగారి యుత్తర్వులకెంతయు విచారపడి పేరినీఁడాతని సంతోషముతో నొప్పగించుకొనియెను.

గీ. ఐదుగురకు వంశాంకూర ♦ మబ్బెనంచు
మురియుచుండంగ నాముద్దు ♦ మురిపెమకట!
కన్నతండ్రికే కష్టమై ♦ కానుపించెఁ
గంచెయే చేను మేసిన ♦ గలదెదిక్కు.

అని పలుమార్లు విలపించుచు నాకుఱ్ఱవాని సతిగారాబముతోఁ బోషించుచుండెను. వీనితోఁగూడి యాడుకొనుటకై వాని మిత్రులనుగూడఁ గొనివచ్చి తన పోషణమందే యుంచుకొనియెను. బాలనాయకుఁడును వాని మిత్రులును దినదినప్రవర్ధమానులగుచుండిరి. కొన్నాళ్ళకు బ్రహ్మనాయని కొలువునందు గండుకన్నమనాయఁడు తన కుమార్తెయగు మాంచాలను సభాసదులకుఁ జూపించి "యీ బాలిక నొక యుత్తమకులీనునకొసంగి వివాహముచేయ నుద్యమించితిని. ఆతఁడు యౌవనవంతుఁడై యుండవలె" ననెను.

ఆ సమయంబునఁ బేరినీఁడుఁగూడఁ గలఁడు. వెంటనే యాతండొక పరిచారకునిఁ బంపి తన పోషణమున మెలంగుచున్న బాలనాయకు రప్పించి కన్నమనాయనికిఁ జూపి వీనికిచ్చి వివాహముసేయు" మని యడిగెను. బ్రహ్మనాయఁడు కుమారుని గుర్తించెను. వెంటనే కనుమదాసుని బిలిచెను. తన యుత్తరువునుల్లంఘించిన కారణముఁగూర్చి ప్రశ్నించెను.

కనుమదాసు సంభ్రమభావము మోమునఁ దాండవింప "మహాత్మా! చంపుటకు నాకుఁ జేతులు రాలేదు. ఒకరి

వలన నిట్టి ఘాతుకకార్యంబు సేయించుటకంతరాత్మ యంగీకరించలేదు. విధిప్రాబల్యముచే మీకీ బాలుండు భారముగాఁ దోఁచుటచేఁ బిల్లలకోడికుఁ బరితపించెడి మీ సోదరున కొసంగితి. ఇదియ వృత్తాంత" మని సమాధాన మొసంగెను. బ్రహ్మనాయఁడింకను మొండిపట్టును వీడలేదు. బాలనాయఁడు జీవించియున్నచోఁ దనకుఁ గీడుకలుగునని దైవజ్ఞులు పలికిన పలుకులనే గట్టిగా ముడివైచికొనెను. నిండుసభలో బంధుమిత్ర పరివారజనంబులు వినునట్లుగా, దారుణముగాఁ "గనుమదాసా! నీవు జాలిఁదలంచితివని నేనూరకుండువాఁడనుగాను. మదీయాజ్ఞోలంఘనము నీకు భావ్యముకాదు. తత్క్షణంబ వీనిఁ గొనిపోయి వధ్యశిలపై వధించుటయే కాక వధించిన శిరంబును నాకుఁ జూపించున" దని గఠినోత్తరువుల నొసంగెను.

పాపమాతఁడేమి సేయఁగలఁడు? సభాసదులలో వాని మాట కాదని యెదిరించఁగలవారెవ్వరు? బ్రహ్మనాయని యాజ్ఞ కనుమదాసునకు నిర్వర్తించకఁ దప్పనిసరియయ్యెను. వెంటనే యాతనిఁ గొనిపోవ లేచెను. సభాసదులు కన్నుల వెంట నీరంబును గార్చఁదొడంగిరి. బాలనాయకుఁడు వధ్యస్థానమునకుఁ గొనిపోఁబడెను.

కనుమదాసుఁడా బాలుని వధ్యశిలపై నెక్కించి కత్తి నెత్తియు నంతలో విచారముపెనఁగొన "నక్కటా! దైవమా!

నిరపరాధియగు నీబాలుని, లోకత్రయవీరుండు కాఁదగిన యీ బాలుని, నభిమన్యుతుల్యుఁడగు నీబాలుని నిష్కారణముగ వధింప వలసి వచ్చెనే! అయ్యో! బ్రహ్మనాయఁడెంతయవివేకియయ్యెను? పిల్లలకొఱకై పుట్టపుట్టకును, చెట్టుచెట్టుకును మ్రొక్కువారెందఱు? కనఁబడినవారినందఱను బ్రశ్నలవేయువారెందఱు? జపతపంబులు సేయించుటతోడను, దివ్యస్థలంబుల సందర్శించుటతోడను, గష్టపడువారెందఱు! తన యన్నదమ్ములలో నెవ్వరికిని సంతానప్రాప్తి లేనేలేదే? తన కొక్కనికేగదా యీ యొక్క పసికందును భగవంతుఁడు బ్రసాదించెను. తన వంశమంతయు విధ్వంసమగును గదా! వంశాంకూరమగు నీ బాలుని వధించుమని గఠినంబుగఁ బలుకుటకా సర్వేశ్వరుఁడెటుల నిట్టి బుద్ధిఁ బ్రసాదించెనో? ఆవులించినఁ బ్రేవులు లెక్కించఁగల బ్రహ్మనాయని నితర విధముగా నమ్మించుటకేని యవకాశము కలుగకున్నదే? వధించిన శిరంబును జూపునదని యుత్తరువొసంగె. ఏ శిరంబును గొనిపోయి నమ్మింతమన్నను మన మాయ లోఁబడువాఁడు కాఁడయ్యెను. నాకేదిగతి? నేనీ మహాఘోరకార్యమున కొడిఁగట్టికొని యిహంబున శాశ్వత నిందల పాలగుటయును, బరంబున దండధరుని ప్రచండదండ బాధల నందుటయును బ్రతిఫలముగాఁ బొందవలయునా?" యని కొంతవడి దుఃఖించి బాలనాయనితో "నాయనా!

నీవీ బ్రహ్మనాయని సుతునిగాఁ బుట్టకుండ మఱియొకనికిఁ బుట్టియున్నచో నూఱేండ్లు మనియుండెడివాఁడవేమో? నీ నిండు ప్రాణములను నా ప్రారబ్ధవశంబునఁ జేతులార మన్నేఁ గొనవలసివచ్చెనే? తండ్రీ! ఆ పాడుబ్రహ్మకింత బుద్ధియేల లేకుండవలయును? నిన్నుఁ బుట్టించకుండినను మాకింత విచారము లేకుండెడిదిగదా?

ఉ. నిండుసభాంతరాళమున ♦ నీ జనకుండిడినట్టి యాజ్ఞనం
దుండినవారలెల్లఱును ♦ హోరున యేడ్చుచు నన్నుఁ గష్టచి
త్తుండని దూఱుచుండ నినుఁ ♦ ద్రుంచఁగఁ దెచ్చితి బుద్ధిలేని మూ
ర్ఖుండను నన్ను దుర్గతులు ♦ గూడక సద్గతులెట్టు కూడెడిన్॥

కులమునకు మాలవాఁడననియేగదా నీ తండ్రి యీ ఘోరకార్యమును నా నెత్తిపైఁ బెట్టినాఁడు? అంతియేగాని నా జననప్రకారమెట్టిదియో; నా గుణములెట్టివియో తా నెఱింగియుండియు వాటినైనన లక్ష్యపెట్టకపోయె. బాలకా! ఇప్పుడు నా కార్యమును నెరవేర్చుకొని భవదీయ రుధిరపూరితశీర్షముఁగొని బ్రహ్మనాయని సముఖంబున కరిగినతోడనే సభ్యులెల్లఱు నా వంకఁ జూచి యెంతగ నేడ్తురో? నన్నేమని దూఱుదురో? ఎంతటి మాత్సర్యమును వహింతురో? వారందఱి మొగమేగతిఁ జూడఁగలను 'నాయనా యని రోదనమొనర్చుచుండెను.

బాలుండు ధైర్యము వహించెను. తనువును బరాత్పరార్పణమొనర్చెను. "జాతస్యమరణం ధ్రువ" మ్మను నార్యోక్తిని హృదయఫలకమున భద్రపరచెను. "కనుమదాసా! అజ్ఞనిచ్చినది నా జనకుండు. సంతోషపూర్వకముగ శిరంబొసంగుచున్నది నేను. నీవేల సంశయింపవలయును? బ్రహ్మ నన్నుఁ బుట్టించినప్పుడే నా యాయుర్దాయమింతే యని నిర్ణయించెను. వాని నిర్ణయమును దాటుట కేరికిని శక్యముకాదు. నా కర్మమునకు నీవు చేయఁదగినదియులేదు. కానిమ్ము. నీకార్యమునందప్రమత్తుండవై యుండు" మని శాంతివచనంబుల నాతని శాంతపరచెను.

బాలుని మనోధైర్యమున కెంతయు మెచ్చుకొనెను. మెచ్చుకొని యేమి ప్రయోజనము? ఆతని ధైర్యస్థైర్యముల బరకించి మఱింతగా నేడ్చెను. ఎంతసేపేడువఁగలఁడు? గత్యంతరమేమియు నాతనికిఁ దోఁపలేదు. కనుమదాసుఁడు తన హృదయమును బదిలపరచుకొనెను. కఱకుకరవాలమెత్తెను. ఒక వ్రేటు వేసెను. బాలుని శిరంబు తెగలేదు సరిగదా ఖడ్గరాజమే చూర్ణమయ్యెను. మాయ యెట్టిదో యెవ్వరికిని దెలియదు. కనుమదాసునకు రెండవకత్తి యేది? అనేక పర్యాయములు వీరవిహారమును నడపినట్టియుఁ జిరకాలము నుండియుఁ దన్నాశ్రయించుకొనియున్నట్టియు నస్త్రరాజంబే

జూర్ణమైపోవ నా తరుణమున రెండవకత్తియున్నను నాతండు ధరించఁగలఁడా? వెంటనే బాలుని వెంటఁగైకొని బ్రహ్మనాయని సభాభవనంబునకుఁ గొనిపోయి నడచిన వృత్తాంతమును నివేదించెను. సభ్యులానందసాగరమున నోలలాడిరి. కరతాళధ్వనులు గావించిరి. ఇంకనేని నీబాలుని రక్షించునదని యేకగ్రీవముగా బ్రహ్మనాయనితో మొరఁబెట్టుకొనిరి. వారి కితరవిధముగా సమాధానమొసంగుట కాతని మనం బంగీకరించలేదు. బాలనాయనిపైఁ గనికరము కలిగినది. వెంటనే గండుకన్నమనాయనిఁ దన కుమార్తె నొసంగి వివాహము జేయుమని కోరెను. ఆతండును సమయమును గనిపెట్టి విశేషద్రవ్యము నాసించెను. బ్రహ్మనాయఁడు కన్నమనాయని సంతోషపెట్టి యొక శుభముహూర్తమున బాలనాయనికినిమాంచాలకును వివాహముఁ గావించిరి. వివాహానంతరమున బాలనాయఁడు తండ్రితోఁ గలిసి ప్రవాసమున కరిగెను.

౭

నాయకురాలికీర్ష్య యింతటితోఁ బోలేదు. బ్రహ్మనాయని ప్రవాసమునకామెకుఁ దృప్తి కలుగలేదు. వాని గర్వంబుసర్వంబుఖర్వంబుగానొనర్చుటకై తగినయెత్తుల వేయుచునే యుండెను. ఆతండు బ్రతికియున్నంతకాలమామెకు

నిదురయేలేదు. వాని విభవంబులన్నియు వమ్మయిపోయిన వార్త నాలించుదనుక నామెకు సంతోషములేదు. మందాడిలో మహదైశ్వర్యములతోఁ దులతూగుచున్నారని విన్నది. మఱల నడవిజాతులవారినిఁ బోధచేసినది. విశేషధనము మొదలుగాఁగల పసదనంబు లొసంగినది. బ్రహ్మనాయని పశువులను బట్టుకొని పాఱఁదోలిరమ్మనియుత్తరువొసంగినది. కిరాతకులును తమ సాధనంబులతో బయలుదేఱి మందాడికిఁ జేరి పశువుల నల్లకల్లోలముఁ గావింప నుద్యమించుచున్న తఱి లంకన్న వారి నెదుర్కొని ఘోరంబుగాఁ బోరాడెను. కాని మృత్యుదేవత వానిఁ గొనిపోయెను. అందుచేఁగనుమదాసునకుఁ జేతినిండఁ బనికలిగెను. కనుమదాసుఁడసమానబాహుబలశాలి యగుటచేఁ దన శక్తిసామర్థ్యముల వినియోగపరచి వైరిదళంబును నుగ్గునూచగాఁ గావించుటయేగాక పొలిమేర దాటువఱకును దఱిమెను. బ్రహ్మనాయఁడీయల్లరి విన్నదాది మందాడి యందుండుట కిచ్చగింపలేదు. వైరిమూకలవలన నిరంతరమేదో యొక దుర్ణయము జరుగుచునే యుండుననియు, దానికొఱకు విశేష పరిశ్రమ మంద వలసి వచ్చుననియు, దుష్టులకు దూరముగా నుండుటయే యుత్తమమనియు, నిశ్చయించుకొని పరివారయుతుఁడై మందాడిని విడిచి శ్రీశైలముఁ జేరెను. శైవ మతాచారముల నాతఁడెంతగా నసహ్యించుకొనినను, విష్ణుమత ప్రచారమున

కెంత కష్టించినను దైవదూషణాచార మాతనియొద్ద లేకుండుటచే శ్రీమల్లికార్జునస్వామిని సందర్శించి వలయు నభిషేకాదులఁ జేయించి, విప్రుల భూరిదక్షిణలచే సంతృప్తిఁ బరచి యచటి ప్రభుండైన మాకరాజును దర్శించి "ప్రభూత్తమా అరికులారణ్యవిచ్ఛేదనాధారభూతమై, నాయనుంగు నెచ్చెలియై దనరారు యీ కఱకు కరవాలమును మీ యొద్దఁ గుదువగా నుంచికొని నాకుఁ గోటి రూప్యంబులు ఋణంబుగా నొసంగవలసిన" దని కోర నాతండు ఋణమిచ్చుట కంగీకరింపకఁ గొన్ని గ్రామముల గుత్తగా నిచ్చుట కనుమతించెను. అవి యిరువదిమూడు గ్రామములు. వాటిలో మార్కాపురము, దూపాడు, చేపలమడుగు, కోలకులము, అంబసముద్రము, గణపవరము, త్రిపురాంతకము, మేడపి యనునవి ప్రధానములైనవి. ఈ గ్రామము లన్నియుఁ గర్నూలు, మండలములోనివి. మాకరాజుయొక్క యనుమతినంది యటనుండి బయలుదేరి బ్రహ్మనాయఁడు సపరివారముతోఁ ద్రిపురాంతకము జేరి యటఁ గొన్నినాళ్ళుండి పిదప మార్కాపురంబున కరిగి యటఁ "జెన్నారాయనిపేర నొక విష్ణ్వాలయమును గట్టించి యచ్చటనుండి మేడపికిఁబోయి యాయూరనే నివాస మేర్పచుకొని నియమబద్ధుఁడై సప్తవర్షంబులు ప్రవాసము నడపెను. నియమితకాలానంతరమున బ్రహ్మనాయఁడు స్వజనంబుతో నాలోచించి నలగామరాజు నొద్దకు రాయబారమంపఁ గృతనిశ్చయుఁడయ్యెను.

౮

వీరసోముని కొడుకు కొమ్మరాజు. వీనికుమారుఁడలరాజు. ఈతని రాచమల్లుఁడని బిరుదనామముతో పిలుచుచుందురు. అలరాజు పెదమల్లదేవునకు మేనల్లుఁడు. నలగామనకల్లుఁడు. ఒకప్పుడు బ్రహ్మనాయఁడు తన యన్నగారైన పెద్దనాయనికిని, యలరాజునకు వివాదము ఘటస్థమైనపుడు మధ్యవర్తిగా నిలువఁబడి తగవుఁదీర్చెను. అయినను వీరి యుభయులకును నంతరంగంబులయందుఁ గ్రోధాగ్ని రగులుచునే యున్నది. యలరాజును రాయబారిగా నంపవలయునని బ్రహ్మనాయఁడు నిశ్చయించెను. అలరాజు యుద్యోగపదవి వహించుటకాతని తలిదండ్రుల కిష్టములేదు. కాని బ్రహ్మనాయని యెడఁగల విశ్వాసమునుబట్టి యలరాజు వానియాజ్ఞ నిర్వహింపఁదలఁచి తలిదండ్రుల నేదోయొక విధముగా సమాధానపరచి తనకేకీడుఁ గలుగకుండ బ్రహ్మనాయని వలనఁ బొందిన తులసిమాలికను ధరియించి గురిజాలకు బయలుదేరెను.

ఏ కారణముచేతనో బ్రహ్మనాయనికా తులసిమాలిక నీయ నిష్టములేదు. అందుచేఁ దనయునిఁబిలిచి త్రోవమధ్యంబున నలరాజును గలిసి యాతులసిమాలికను వంచనంబునఁ గొనిరమ్మని యాజ్ఞనిచ్చెను. బాలనాయఁడు జనకాజ్ఞఁ గొని

పందెపు గొఱ్ఱెపొట్టేలు నెక్కి వెడలి కొంతదూరములో నలరాజును గలిసెను. ఇరువురు నిష్టాగోష్ఠి మాటలాడికొనుచుఁ బోవుచుండిరి. దారినడుమ వీరొక కాల్వనుదాట వలసి వచ్చుటచే నిరువురునొక పందెమును వైచికొని దాటుట కేర్పరచుకొనిరి. ఓడినవాడు తనయొంటినున్న యాభరణములను గెలిచినవారి కొసంగుటయే వారి పందెము. దురదృష్ట వశంబున నలరాజోడిపోవుటచేఁ దనయాభరణముల నన్నిఁటిని బాలనాయకున కొసంగెను. వాటిలోఁ దులసిమాలిక కూడఁ గలదు. వాటిని గైకొని బాలనాయఁడా యలరాజున కేదియో సమాధాన మొసంగి వెనుకకు మఱలివచ్చి తండ్రిగారిని దర్శించి తులసిమాలిక నొసంగి యాతని మెప్పులకుఁ బాత్రుఁ డయ్యెను.

అలరాజు గురిజాలకుసురక్షితముగాఁ జేరి మామగారైన నలగామరాజుచే నాహూతుఁడై యుచిత మర్యాదల నందెను. విందు లారగించిన పిమ్మట నలగామరాజు నిండు పేరోలగంబునఁ గొలువుఁ దీర్చియుండ నలరాజు "రాజా! మలిదేవాదులు నియమబద్ధులై సప్తవర్షంబులును ప్రవాస దీక్ష నడపియున్నారు. అందుచే వారు తమరాజ్యములోనికి రాఁదలఁచి ముందుగా నన్నుఁ బోయి తమ యధికార పత్రమును గొనిరమ్మని పంపినా"రనితన సందేశమును విన్నవించెను. "అలరాజా! అల్లుఁడవైనందులకు, నాశ్రేయమును

గోరవలసిన నీవు శత్రుపక్షమున రాయబారిగ రా వర్హమగునా! అట్లొనర్చుటకు నీయంతరాత్మ యంగీకరించినదా? యుక్తాయుక్త విచారశూన్యుండవైతివా? రాజగౌరవ లాంఛనముఁ గూడ విసర్జించితివే! బంధుత్వముయొక్క ప్రాముఖ్యతనుగూర్చి యైనఁ దలపోయవైతివే." యని యలరాజుయొక్క సందేశమునకు బదులుగా నలగాముండు పలికెను.

"మామా! నలగామరాజా! నేనొర్చిన కృత్యమునందు దోసమావంతయు లేదని నాయంతరాత్మ చాటి చెప్పుచున్నది. వారిసందేశము నందధర్మమునుంతయు లేదని నా బుద్ధికిఁ దోఁచినది. ధర్మబద్ధమగు సందేశమును నడుపుటందు నాత్మగౌరవ భంగములేదు. అది యట్లుండ నిందు :—చుట్టఱికము మాట విచారింతము. మీరును, మలిదేవాదులును నాకు సమాన చుట్టములేగదా! మీరు నాకుఁ బిల్లనిచ్చుటచేతఁ గొంత యాధిక్యతఁ జెంది యుండవచ్చును. అంతమాత్రముచేత సత్యాల్పమై, న్యాయయుతమై, ప్రజామోదమై యొప్పారు నీకార్యమును నెరవేర్పఁగూడదా? మీరిటులఁ దలఁచుట భావ్యమగునా?" యని యలరాజు పలికెను. నలగామరాజున కాగ్రహము వచ్చినది. నాయకురాలి చేతిలోఁ గీలుబొమ్మ కాన నాతఁడట్టి యాగ్రహముఁ బూనుటలో విచిత్రమేమియును లేదు. "అవును, మలిదేవాదులు నాతోడిసమానబంధువులే. అట్లను

టకు నీకు నోరెటువచ్చెనో తెలియకున్నది. నీపదవినైన నీవు గుర్తింపక నిన్న గాక మొన్న నీకు శత్రువై ముప్పుతిప్పలఁ బెట్టిన పెద్దనాయనితమ్ముఁడగు బ్రహ్మనాయఁడు నీకు గురుఁడయ్యెనా? దేవుఁడయ్యెనా? ఒక దేశమునకుఁ బ్రభుఁడవై నేటికి దూతకార్యము నెరవేర్పవచ్చితివా? మానాభిమానముల మంటఁగలిపితివా? ఛీ! ఛీ! నీముఖముఁ జూడనగునా,, యని రోషభీషణాకారుండై యిష్టము వచ్చినట్లెల్లఁ దూలనాడెను. పౌత్రతేజ మీతనిని గొంతవఱకుఁ బీడించినది. ఆగ్రహ మెంతగా నడఁచుకొన్నను నాగకున్నది. బంధుత్వముమాటఁ దలఁచనీకున్నది. వెంటనే యాసనమునుండి లేచెను. తీవచూపుల్లఁ బ్రభునిపైనిగుడించెను. నలగామా! నీవు బంధువుఁడవనియే, ధర్మమునకుఁ గట్టుఁబడెదవనియే, దయాదాక్షిణ్యములు కలవాఁడవనియే, యుక్తాయుక్త విమర్శనాశీలుండవనియే, స్వజనాభిమానపూరితుఁడవనియే, విశ్వసించి నీయింటనడుగు పెట్టితిని. ఇట్టిదుశ్శీలుండవనియు, నొక యాఁడుదానిచేతిలోఁ జిక్కి యాఁడుచుంటివనియు గ్రహించియున్నచో నెట్లుండెడిదో? ధర్మయుత సందేశమును నడుపవచ్చిన నన్ను నిందుకొలువున నింగితజ్ఞాన మింతేనిలేక తూలనాడిన నీయట్టివాని మొగము నేను చూడవచ్చునా? న్యాయాన్యాయ పరిపాలనా దక్షుండగు భగవంతుఁడే యీ న్యాయమును దీర్పఁగాక" నని నిర్భయముగాఁ బలికె సభా

భవనమును వీడిపోయెను. ఆతని వాక్కులకు సభాసదులెల్లఱును వెఱఁగందిరి.

ఆ కాలమునకుఁ గనుమదాసు చర్లగుడిపాడులో నుండెను. అలరాజు తిన్నఁగాఁ జెర్లగుడిపాడున కరిగి నడచిన వృత్తాంతమంతయు నాతనికిఁ దెలిపి తానాపరాభవముతో బ్రహ్మనాయని ముఖమును జూడఁజాలనని బలికి యచ్చటనే యుండెను. చెర్లగుడిపాడులో నీతఁడు కలఁడనువార్త నెఱింగి భూరమాదేవి కుమారులలో నొకఁడగు నరసింగుఁడను నతఁడును, నాయకురాలును కుట్రచేసి యొకబ్రాహ్మణునిరావించి వానికి ద్రవ్యాశఁగల్పించి చర్లగుడిపాడున కనిపి యలరాజునకు విషముఁ బెట్టించి చంపించెను. ఆహా! నాయకురాలు కుటాలోచనములకు, దురాగతములకు నాయకురాలే యయ్యెను. ఈ ఘోరకార్యము నెరవేరునంతఁదనుక యుద్యమమును రహస్యముగనే యుంచిరిగాని బహిరంగము చేయలేదు. నలగామునకుఁ దెలియనీయలేదు.

నలగాముని కుమార్తెపేరు రత్నాలపేరమ్మ. ఈ బిడయే యలరాజుభార్య. భర్తయకాలమరణవార్తను వినినది. మొదలునరికిన యరటిచెట్టువోలె బుడమిపైఁబడి పెద్ద పెట్టున నేడ్చినది. చారులవలన నడచిన వృత్తాంతమును గుర్తించినది. నాయకురాలి నుద్దేసించినది.

"ఓసీ! దురాత్మురాలా! నీవు నాతండ్రిపాలిటఁ బిశాచమువలెదాఁపురించితివి. పెద్దమారెమ్మవై జీవితముఁ గడుపుచుంటివి. సోదరులకుఁ బోరాటములఁ గల్పించితివి. దూరగులఁ జేసితివి. వంచనోద్యోగమున విరామము లేకుండ సంచరించుచుంటివి. నిర్దయురాలా! నాపసుపుకుంకము నీకు భారమై పోయినదా? లోకములోని యాఁడువాండ్రందరు నీకుఁ బలె బాలవితంతువులై, రాకాసులై, లోకకంటకురాండ్రయి తమ జేనెడు పొట్టల నేదో విధముగ గడుపు కొనవలయునని తలంచితివి కాని మానాభిమానములు గల కాంతల ప్రవర్తనముల గుర్తింపవైతివి. వారి యుసు రేరూపముగఁ దాండవమాడి తగిన ఫలమునుజూపునో యోజింపవైతివి. కానిమ్ము. దీని ఫలితమును నీవే యనుభవింపు"మని యెన్నెన్ని విధంబులుగనో దూరినది. మఱలఁ దండ్రినుద్దేసించినది.

"తండ్రీ! నీ హృదయ మీవిధముగా మాఱుననిగాని, యొక యాఁడుదాని యధికారమునఁ దయాదాక్షిణ్యముల విసర్జించి, నైన వంశంబున కపకీర్తిఁ దెచ్చి యిట్టి పనికిమాలిన వాఁడ వగుదువనిగాని యెవ్వరమును గలలోనైనఁ దలంచక పోతిమి. కన్నకూతురనే! అరచేతిలోని యప్పమురీతిఁ బెంచి నాఁడవే! స్వయముగాఁ గష్టించి విద్యాబుద్ధులఁ జెప్పితివే! లక్షలకొలంది ద్రవ్యంబును వెచ్చించి యత్యంత వైభవంబుగాఁ గల్యాణమహోత్సవముఁ జేయించితివే! అట్టివాఁడవా పిశాచి

మాటలలోఁ బడి నాకీదుస్థితి గలుగఁజేయుదువా! ఛీ! ఛీ! ఈ వన్నెవాని నిన్ను మఱలఁ జూడగల్గుదునా? పసితనంబునసే నాకు సంభవించిన యీదుర్గతితో నింకమనఁగలనా? ఈ లోకమునను నా యట్టి యభాగ్యురాలు లేకున్నంత మాత్రమున లోటున్నదా! ఆహా! ఎంతనాటకము జరిగినది! ఎట్టి పాత్రమును ధరించితివి. ఈ విషాదాంతపు గాధకు నీవే సూత్రధారుండవై పుణ్యమును గట్టుకొమ్మని దూరి తానాత్మహత్యకుఁ దొడఁగి యీ లోకమున వీడెను.

ఆహా! నలగామఁ డెట్టివాఁడయ్యెను! జనకుండు పోయినదాదిఁ గంటికి ఱెప్పవలెఁ గాపాడిన బ్రహ్మనాయనికి, సవతి తమ్ములకు, స్వబంధువులకు, నిజతనయుకుఁ గంటకుఁడై పోయెనే!

నాయకురాలికిఁకఁ జేతినిండపని. విరామము లేదు. దూతయైవచ్చిన యలరాజిక్కడనే యంతమొందెను. ఇఁకఁ గర్తవ్యము యుద్ధమే. పరివారమును బిలచుచున్నది. రణోత్సాహమును గల్గించుచున్నది. మూలమూలలఁ ద్రుప్పుపట్టి యున్న కత్తులను, గటారులను, బల్లెములను, బాకులను, బైటకుఁ దీయించుచున్నది. వాటికిఁ బదును పెట్టించుచున్నది. నానావిధ వాద్యగాళ్ళకు వర్తమానములంపుచున్నది. శకటంబుల బాగుచేయించుచున్నది. గజంబుల, నశ్వంబుల, వృషభంబుల పోషణమును గూర్చి యత్యంతశ్రద్ధ వహించు

చున్నది. వేయేల ? గురిజాలలో నేమూలఁజూచినను యుద్ధ సంబంధములగు వార్తలే. అందఱును ద్రొక్కిడులాడుచున్న వారే. నిలువఁబడి యన్యవిషయంబుల మాటలాడువారు లేరు. తగినవారి సహాయముతోఁ గార్యమపూడియే రణార్హ ప్రదేశమని నిశ్చయించినది. ప్రయాణముహూర్తము నిర్ణయించుటలు తరువాయిగా మిగత యత్నంబులన్నియుఁ బూర్తియైనవి. ఇచ్చటి పరిస్థితులీవిధంబుగానున్నవి. కాఁబట్టి మన దృష్టి వీరమేడపిపై నొకతూరి బరపుదము.

౬

అలరాజు మరణవార్తను, పేరమ్మ సహగమనవార్తను విని మలిదేవాదులు పొందిన విచారము వర్ణింప శక్యము కానిది. బ్రహ్మనాయాదులు భావికర్తవ్యమును గూర్చి యోచించిరి. ఎంత యోచించినను రణమొనర్చుటయే పరమావధిగాఁ దోచుటచే బ్రహ్మనాయఁడు వీరవిద్యాదేవి తృతీయపుత్రుండగు బాలమల్లదేవుని వీరమేడపికి రాజుగా నొనర్చెను. తన యుద్యోగపదవియందుఁ గుమారుని నిలిపెను. వీరిరువురకును బాసటగా ననపోతును నియమించెను. మాడచియను పేరుగల వీరవనితను నంతఃపురరక్షకురాలుగా నియోగించెను. తమ పక్షముననుండ నిచ్చఁగలవారలందఱు నాహ్వానింపఁబడి తమ తమ పరివారముతో వచ్చి విడు

చున్నారు. బ్రహ్మనాయఁడు విప్రవరుల రావించి యుద్ధంబునకుఁ బోవఁదగిన ముహూర్తమును నిశ్చయించెను.

వీరులెల్లఱును బ్రహ్మనాయుని సముఖంబునఁ జేరి తమ తమ ప్రతాపాదుల వెల్లడించుకొనుచుండిరి. మదగజంబుల మచ్చున రిపువర్గముపైఁబడి నుగ్గునూచగాఁ గావింతుమని యొకరును, శత్రుదళంబుల నాలమందల చందంబునఁ బారఁదోలెదమని యొకరును, గుంభిని సైతము కాళ్ళతోఁ దన్నివైచెదమని యొకరును, కులగిరులడ్డమైనను సరే పిండి పిండిగ నొనర్తుమని యొకరును, వాయుదేవునినైన నటునిటుఁ బోనీకఁ గట్టివైచెదమని యొకరును, యిట్లే వీరవరులందఱొక్కరొక్కరుగా నుత్సాహవంతులరై పలుకుచుండ, వారి మాటలకాతండు సంతసించుచు మఱింత ప్రోత్సాహకరములగు మాటలచే వారిని తృప్తులఁగావించుచుండెను.

ప్రయాణదినంబు వచ్చినది. రణభేరులు దిక్తటంబులు మాఱుమ్రోగునట్లుగాఁ జెలరేగుచు, ముందు సాగుచుండఁ, దమకుఁగల గజాశ్వదళంబులతోడను, వీరవరులతోడను, సహాయార్థమేతెంచిన భూపాలురతోడను, ప్రభువరుండగు మలిదేవునితోడను, బ్రహ్మనాయఁడు రణభారమూని కార్యమపూడికిఁబయలుదేరెను. వీరి ప్రయాణోత్సవంబును వీక్షించిన వారెల్లఱుఁ బటువిక్రమాఢ్యులగు పలునాటి వీరవరులుత్సా

హావంతులై కదనసీమ కరుగుచుండిరని పొగడుచు వారిని విజయలక్ష్మి వరించునటుల సర్వేశ్వరుని బ్రార్థింపఁ దొడఁగిరి.

బ్రహ్మనాయఁడు త్రోవ మధ్యంబునఁ ద్రిపురాంతకమునదిగి త్రిపురాంతకేశ్వరుని సందర్శించి విధివిధానముగాఁ బూజించి యటనుండి బయలుదేరి గరికెపాటివారి పార్ధనమీద నచటనాగి వారి యాతిథ్యమంగీకరించి, పిమ్మట మేళ్లవాగుఁ జేరెను. మేళ్లవాగునకును గార్యమపూడికిని నాఱు మైళ్లదూరముకలదు. ముందుగాఁ దామే కార్యమపూడిఁ జేరుట భావ్యముగా నుండదని యూహించి బ్రహ్మనాయఁడు తన తనయనుచరుఁడగు కన్నమదాసును బిలచి కార్యమపూడికిఁ జని విశేషముల నరసిరమ్మని పంపెను. కన్నమదాసుఁడాజానబాహుండు. ఎగుభుజంబులు కలవాఁడు. కోరమీసములవాఁడు. ఎఱ్ఱజేరు గుడ్లు గలవాఁడు. ఆతండు బ్రహ్మనాయని యాజ్ఞఁగొని యర్ధరాత్రింబున నేకాంతముగా నాయుధపాణియై బయలుదేరి కార్యమపూడిఁ జేరి యచ్చోనున్న యొక యెఱుకలసానివలన విశేషంబుల నెఱింగి వచ్చి బ్రహ్మనాయని దర్శించి నలగామాదులింకను గార్యమపూడికి రాలేదనియు, నొకటి రెండు దినంబులలో రానుండిరనియు, యుద్ధయత్నములు విరివిగా జరుగుచున్నవనియుఁ దెలిపెను. కన్నమదాసుని యాంతరంగిక వర్తనంబున కాతండెంతయో మెచ్చుకొనెను. ఇఁకఁ గార్యమపూడికిఁ జేరుటయే కర్తవ్య

మని నిశ్చయించెను. సకలసన్నాహములతోఁ గార్యమపూడికిఁ జేరి యచ్చోట విడసిరి. నాటిదినము గడచిపోయినది.

మఱునాఁడు వీరులెల్లఱును గుమిగాఁగూడి బ్రహ్మనాయని సందర్శించి "దేవా! శత్రువీరవరులఁ దిలకించినంతనే మాశస్త్రరాజంబులు శాంతింపఁజాలవు. యథేచ్ఛగా రణరంగంబున వీరవిహారమొనర్ప మాకనుజ్ఞ నీయవలయు"నని తొందరింపసాగిరి. వీరి తొందర గ్రహించి బ్రహ్మనాయఁడు "వీరవరులారా! మనమేల వేగిరపాటుఁ జెందవలయును? అధర్మమునకు మనమెంతమాత్ర మొడఁబడరాదు. లోకములో నప్రతిష్ఠనందరాదు. మరియొకతూరి యింకొక రాయబారి నంపి వారియుద్యమమును విరమింపవలసినదని జెప్పింతము. అంతమాత్రమున వారు లొంగుదురని నా యభిప్రాయము కాదుకాని మనము రాజధర్మములు నెఱింగియుండియు వాటి నతిక్రమించనేల? రాయబారి నంపినంతనే మనకు సంభవించునష్టమేమియును లేదు. మీరు శాంతింపుఁ"డని వారిని శాంతింపఁజేసి మిక్కిలి నిపుణమైన బుద్ధిఁ గలిగినట్టియు, భక్తి విశ్వాసములు గలిగినట్టియు భట్టమూర్తి నొకనిం బిలిచి,

"అయ్యా! నీవు మాకు దూతవై గురిజాలకుఁ జని నలగామరాజును సందర్శించి:—

చ॥ అనుజులతోడి పోరు తగు • నా? వినువారలు నవ్వరందురా ?
రణమొనరించుటన్న సుక • రంబగు కార్యమె? యోనృప

న్నిన పలలోనఁ జిక్కి-యిటు • క్షితిఁ ద్యజించుట ధర్మమౌనె! నీ
మనమునఁ గేని మార్చుకొని • మానుము యుద్ధపటంముఁదెల్పుమా॥

అని సందేశమొసంగి పంపెను. ఆతండు బ్రహ్మనాయని యాజ్ఞ శిరసావహించి గురిజాలకుఁజని నాయకురాలి సహా కొలువుఁ దీర్చియున్న నలగాముని దర్శించెను. నలగాముఁడు నాతనిఁ దగురీతిని గౌరవించెను.

సభాస్థలంబున జరుగుచున్న వినోదముల భట్టుమూర్తి నేత్రానందకరంబుగాఁ దిలకించెను. అనంతరమునఁ గుశల ప్రశ్నంబులచేఁ గొంతకాలముఁగడపిరి. పదంపడి భట్టుమూర్తి నలగామునివంకకుఁ దిరిగి.

“ధర్మాధర్మ విచక్షణాదక్షుండవు. శౌర్యవిక్రమకళా సంపూర్ణ చంద్రుఁడవు నీవెఱుఁగని ధర్మములు లేవు. నీవును మలిదేవాదులును సోదరులుగాని యన్యులుకారు. వైరులు కారు. పగఁదాల్చుట వలన నుభయపక్షములవారికిని భ్రష్టుత్వమే ఫలితముగదా. జయాపజయంబులు దైవాధీనంబులగుటంజేసి వాని ఫలితమును మునుమున్న నిర్ణయింపఁజాలము. లోకులు పలుగాకులు. ఒరుల వచ్చఁదనమునుజూచి యోర్వఁజాలనివారలనేకు లుందురు. వారు ఆత్మలాభపరాయణులు. ప్రభుసమక్షంబున నిచ్చకంబుల నాడుచుఁ దమతమ ప్రజ్ఞాతిశయములఁ జాటుకొనుచుందురు. దాయాదద్వేషమును రగుల్గొలుపుటలో నసహాయశూరులు. అందువలనఁ గలిగెడి ఫలితముల విచారించవలసిన యవసరము వారికిలేదు. దాయాదద్వేషము వలన భరతవంశంబున కెట్టిలాభము కలిగెనో మనము వినియే యున్నారము. ఉభయ పక్షములవారును సోదరులే యగుటచే నీవగకూడ భారతగాథ ననుకరించుచున్నది. ఎటుజయములభించినను సంతోషవిచారము లుభయ పక్షములవారికి సమముగనే యుండఁగలవు. యుద్ధోపక్రమణము, జననాశనమునకు, ధననాశనమునకు మూలమై దేశానర్థదాయకమగును. ఐకమత్యము దేశౌన్నత్యమునకుఁ బ్రథమసోపానము. ఆసోపానము నాధారముగాఁ జేసికొందుమేని పగతురు వెఱతురు. లోకము సంతసించును. అంతియేకాని యశంబును, రాజ్యంబును, శౌర్యమ్మును, గౌరవమ్మును వమ్ముఁజేయఁదలంచుట రాజనీతికాదు. కార్యమునకు మునుపే యోజనముండవలయును. పదంపడి పశ్చాత్తాపమందిన ప్రయోజనమేమియు నుండఁబోదు. కాఁబట్టి నాహితమాలించి సోదరులపైఁ బగఁగొనక వారికి రాజ్యములోనికి వచ్చునటుల నధికార పత్రమొసంగి నీదయావాత్సల్యములఁ బ్రకటించుకొమ్ము. అనుఁగుభూపాలుని యశోలతను బెంపొందనిమ్ము. మమ్ముల ముదంబందనిమ్ము. నాకు మీయెడఁగల భక్తివిశ్వాసములనుబట్టి యిటుల స్వతంత్రించి నాయోపినంతవఱకు హితంబుపదేశించినందులకు క్షమింపు“ మని పలికె.

నలగాముండాపలుకులనన్నిఁటిని శ్రద్ధాళుఁడై యాలించెను. దృష్టిని నాగమ్మపైఁ బరిపెను. ఆయమ్మ యేదియో

సన్నఁజేసెను. నలగామరాజు సంజ్ఞయొక్క భావమును బాగుగా గ్రహింపఁగలిగెను. భట్టుమూర్తిపంకకుఁ దిరిగెను."

"ఓయీ! భట్టూ! నీహితవాక్యంబుల నాలించితిని. జాతిలక్షణము ననుసరించి యేమేమియో పొగడితివి. వాటిని వింటిని కనుక గుక్కఁద్రిప్పుకొనకుండ నేకరువెట్టినధర్మపన్నములవలన నాయాసపడితివేమో! ఇంతదప్పికగొని వచ్చినదారినే వెడలి మేటిపరాక్రమవంతుఁడనని విఱ్ఱవీగు బ్రహ్మనాయని గలిసి.

గీ. పిన్నవారి నేటికి యరి ♦ వీరవరుల
కత్తులకు నర్పణమొనర్చి ♦ కొలువులుగ
బాఱఁజేసెదు రుధిరంబు ♦ బ్రహ్మనాయ
శరణమును గోరుమని బుద్ధిఁ ♦ గరపుమయ్య.

అని భట్టుమూర్తికి సమాధానమొసంగెను.

భట్టుమూర్తి వాని మూర్ఖత్వమునకుఁ గొంతవడి విచారించెను. "ఏమైనఁ గానిమ్ము. నా వచ్చినపనిని నిర్వహించుకొని పోవుటయే శ్రేయ" మని నిశ్చయించెను. "రాజా! నా హితంబు నీకు రుచించినను, రుచింపకున్నను నావిధిని నెరవేర్చుకొనక తప్పదు. జాతిలక్షణము ననుసరించియో, లేక మీ శ్రేయంబునుగోరియో యింతదూరము వచ్చుటయుఁ, దోచినభంగి నింత హితంబుఁ గఱపుటయు జరిగినదిగదా? ఇందెయ్యది యదార్థమో నిర్ణయింప సకలలోకసాక్షీభూతుఁడైన పరాత్పరుఁడున్నాఁడు. ప్రభూత్తమా! ఒకవేళ మీకు పగయే ప్రధానమని తలంచుచో, మీరే

విజయలక్ష్మిని బొందఁగల్గెదరని ధైర్యమున్నచో, మలిదేవాదులు బ్రహ్మనాయని సహాయముతో యుద్ధసన్నద్ధులై కార్యమపూడికి వచ్చియున్నవారు. వారలు సంధికైనను సరే, లేకున్న రణంబునకైనను సరే సిద్ధముగనే యున్నారు. బ్రహ్మనాయని పౌరుషము జగద్వితమేగదా!

ఉ. ఆయుధమున్ ధరించి సమ ♦ రావని నిల్చి రిపుక్షయంబునుం
జేయుచునుండఁగా నెదుట ♦ నిల్వఁగఁజాలిన వీరుఁడెవ్వఁ డా
నాయని శౌర్యముం దలఁచి ♦ నంతనె గుండెలు తల్లడిల్లవే?
పాయవె ప్రాణవాయువులు ♦ బ్రహ్మకు శక్యమె వానిఁగెల్చుటల్.

మీ రెంతగాఁ గంటగించుకొన్నను నింకొక్కతూరి హితంబుఁ దెలిపెద నాకర్ణింపుఁడు.

ఉ॥ యుద్ధమనర్థమయ్య; పగ ♦ నొంచుట చెల్లఁగదయ్య; సద్దయా
బద్ధుఁడవై సహోదరుల ♦ భాగమునిచ్చుట ధర్మమయ్య; దు
ర్బుద్ధులు రెండువైపులను ♦ మోసముఁదెచ్చుఁగదయ్య; యుద్ధస
న్నద్ధుఁడకాక సంధిని నొ ♦ నర్చుటకీర్తికదయ్య; భూవరా॥

గీ॥ గండ్రగొడ్డళ్లు, బల్లెముల్ ♦ కఱకుకత్తు
లారణావనిఁదాండవ ♦ మాడుచుండ
నెవ్వరేతీరముకో యెవ్వ ♦ రెఱుఁగఁగలరు
అపుడుతొక్కిడిపడ లాభ ♦ మగునె భూప॥

అని వచియించెను. నలగామునకు రోషమువచ్చెను. "ఓయీ! భట్టూ! ఎదిరిపక్షమువారియొక్క బలాబలంబులను మేమెఱుంగమనియా యింతదాకఁ జదివినావు? మమ్మల

భయపెట్టకుము. వారి ప్రతాపము తెలియుచునే యున్నది లెమ్ము.

ఉ॥ పమ్ముల నుక్కడంపఁగ స ♦ మర్థతయున్నపు డిట్టి రాయబా
రమ్ములఁ బంపనేల! రణ ♦ రంగమునం దెదిరించి వారి శౌ
ర్యమ్మును జాటవచ్చుఁగద ♦ అందుకసిద్ధమె మేము నీవు వా
క్యమ్ముల వించు భీతిఁగని ♦ వ్యర్థమొనర్పము మాదుయత్నముల్॥

దూతవై వచ్చిన నీతోడ నేలనని శాంతించినకొలంది నిష్టమువచ్చినట్లుగా నదురుబెదురు లేక మాటలాడఁదొడంగితివి. స్వగౌరవమును నిలుపుకొనఁ దలంచితివేని యింతటితో వెడలిపొమ్ము. అటులఁగాదందువా,

గీ. అప్పుడలరాజు పొందిన ♦ యట్టి ఫలమె
కాంచఁగలేదు ; యిందు క్షు ♦ మించ రవరు
యేలఁ జెడిపోయెద వృథాగ ♦ యేగుమయ్య
అలుబిడ్డలఁగలిసి సౌ ♦ ఖ్యంబుపడఁగ.

అని గంభీరముగాఁ బలికెను. బ్రహ్మనాయని యుప్పుఁబులుసులోనున్న మహత్తారక పోలేదు. వాని మనంబును గొంతవఱకుఁ గలవరపరచినది. ఆగ్రహము వచ్చినది, కన్నులెఱ్ఱఁబారినవి. కాని పరస్థలము. ఒంటరివాఁడు. కావలసినంతపని ముందుండ నిప్పుడే యేల తొందరపడవలెనని శాంతించినాఁడు. సభాసదులయొక్కగాని, నలగామునియొక్కగాని, సెలవుఁ గైకొనకయే చివాలునఁ బీఠంబునుండి లేచి సభాభవనంబునువీడి తానెక్కివచ్చిన యశ్వమునెక్కి వెడలి

పోయెను. ఆ యశ్వముయొక్క ప్రతాప మెట్టిదియోగాని భట్టుమూర్తి యెక్కిన మఱునిముసమున కెవ్వరికిని గానరాలేదు. సురక్షితముగా భట్టుమూర్తిని గార్యమపూడికిఁ జేర్చినది. బ్రహ్మనాయఁడు భట్టువలన రాయబార ఫలితమును విని నలగామునిమూర్ఖత్వమునకు విచారించి రణమింక దప్పదని నిశ్చయించుకొనెను.

౧౦

భట్టుమూర్తి రాయబారము విఫలపరచి తన కోరికను సార్థకపరచినందులకై నాగమ్మ యెంతయు నానందవారాశి నోలలాడుచుండెను. నలగాముని ననేక విధంబుల స్తోత్రముఁ జేయుచుండెను. బ్రహ్మనాయని గర్వంబూడ్చివేయు సమయము లభించెను గదా యని చంకలఁ గొట్టుకొనుచుండెను. పరివారమును బిలిచి పరిజనులారా! మీరందఱును బరాక్రమైకాఢ్యులును, ప్రభుభక్తిపరాయణులరని మేమెఱుంగుదుము. మీ నిజబలంబులను జూపఁదగినకాలము వచ్చినది. ప్రభువరునకుఁ బేరు ప్రతిష్ఠల నార్జించి పెట్టవలసిన యవసరము వచ్చినది. ఇంతఁ దనుకఁ దగినంత పనిలేక నిద్రావస్థయందున్న యస్త్రరాజంబుల మేల్కొల్పి శాత్రవదళంబుపై విజృంభింపఁజేయఁదగిన సమయము వచ్చినది. ఉత్సాహవంతులరై, శాత్రవకులకాంతారవీతిహోత్రులరై యెల్లఱును దిగ్భ్రమఁ జెందునట్లుగ రణరంగంబున వీరవిహార

మొనర్చఁదగిన యదను లభించినది. విప్రపుంగవులు రణభూమి కరుగుటకు తేఁపే సుముహూర్తమును నిశ్చయించిరి. రణకోవిదులరగు మీకు నేను వేఱుగఁ బ్రబోధము సేయ నవుసరమే లేదు. అయినను నా నెత్తిపైఁగల భారమునుబట్టి మనసు నిలువక నింతగాఁ జెప్పుచుంటిని. చూడుఁడు- మనము స్వరాజ్య రక్షణోపాయంబుల నరయుచు, స్వధర్మములను గాపాడుకొనవలసియున్నది. ఇన్నినాళ్ళనుండి ప్రభుని సేవించుచున్నందులకు, వాని యుప్పుఁబులుసుఁ దినుచున్నందులకు, మీయొక్క విశ్వాసమును నేవిధంబుగఁ జూపికొనెదరో ఆ భారమంతయు మీదే సుమా" యని హెచ్చరించెను.

ఈ హెచ్చరింపులు జరుగుచుండఁగనే నాగాంబ యాజ్ఞ ననుసరించి సహాయార్థముగఁ గోరఁబడిన రాజులు తమ తమ బలగంబులతో వచ్చి చేరిరి. వారిని నాగాంబ గౌరవపూర్వకముగా నెదుర్కొని, కొనిపోయి తనప్రభువరున కెఱింగించుచుండెను. నలగాముఁడును వారిని గౌరవించుచు రణోత్సాహకరములగు సంభాషణములతో నానందించుచుండెను. నాగాంబ నాటి దినంబంతయు నెప్పుడు తెల్లవారునా యనెడి యాతురతతోడనే కాలంబుఁ గడపినది.

తెల్లవారినది. విప్రవరు లేర్పాటుచేసిన ముహూర్తము సమీపించుటచే నిజసహోదరులతో నేమని యుద్ధము సేయఁగలనని సంశయములోనున్న నలగాముని తన ప్రోత్సాహ

యుతవాక్యములతో నతి త్వరితకాలములోఁ బ్రసన్నునిఁ గావించి సుముహూర్తము దాటకుండఁగనే గజారూఢునిఁ గావించి సకల పరివారముతోఁ గార్యమపూడికిఁ జేర్చెను.

కార్యమపూడిలో వీరికొఱకు తగిన యేర్పాటులు జరుగుచున్నవని మన మీవఱకే యెఱుంగుదుము. కార్యభారమంతయు నెత్తిపైఁ బెట్టుకొనిన నాగాంబ యెవరిమర్యాదల ననుసరించి వారికి విడుదుల నేర్పాటుఁ జేయించి వారికెట్టి కొఱంతలు లేకుండ గౌరవములఁ జూపుచున్నది. శాత్రవుల పరిస్థితులఁ గనుఁగొనుటలో నతి శ్రద్ధఁ జూపుచున్నది. ఇట్లుండఁగనే యుద్ధసమయము సమీపించినది. రణభేరుల మ్రోత ప్రారంభమైనది. ఈనినాదము విన్నంతనే నాగాంబ గుండెలలో రాయిపడినట్లయ్యెను. శాత్రవారణ్యవిచ్ఛేదనము కొఱకీవఱలోఁ జూపిన పరిశ్రమ యొక్క తెప్పపాటులో నాశనమైపోయినది. రణభూమి నవలోకించుటకే యామెకు భీతిజనించినది. ఆయుధమును ధరించి వీథిలోనికి వచ్చుటకే వెనుకంజవేసినది. వేయేల! ఇప్పుడీ గండమునుండి తప్పించుకొనుట యెట్లోయని తత్తఱపడుచున్నది. తత్కాలమున సమయానుకూలాలోచనముఁ జెప్పువారేనిఁ జెంతలేకపోయిరి. పాప మేమిచేయఁగలదు! ఎట్టులెట్టులో నలగామునికడకు వెడలినది. "ప్రభుత్తమా! నేటియుదయమునుండియు నాకన్నియు దుశ్శకునములే సంప్రాప్తమగుచున్నవి. అందుచే నేను

యుద్ధమునకుఁ గడంగుటలో నాకెంతమాత్ర మిష్టము లేకున్నది. యుద్ధమాపుమని వర్తమాన మంపుదమనిన నయ్యది రాజలక్షణముకాదు. కాబట్టి సమయానుకూలముగ వర్తించుట యుత్తమ మనితోచుచున్న"దని పలికెను. అందులకాతండు "నాగాంబికా! నిన్నుఁగాదనఁగలనా? నీవే యుద్ధమునకు వెనుకంజ వైచినపుడు నేనొక్కఁడను పోయి రణభారమును నిర్వహింపఁగలనా? నీ యిష్టమెటులో యట్లులనే వర్తింపు" మని సమాధాన మొసంగెను.

ఇప్పుడు నాగాంబకు కొంతధైర్యమువచ్చినది. వెంటనే సహాయార్థముగ వచ్చినవారిలో ధరణికోట ప్రభుండగు కేతరాజును బిలిపించి "అయ్యా మీరుమాకుఁ బరమాప్తులరు. మా శ్రేయంబునుగోరినవారు. మీరును, జంతపల్లి రెడ్డిగారును మాడుగుల వీరారెడ్డిగారునుగలిసి మాకుప్రతినిధులుగా నెడలి బ్రహ్మనాయని సందర్శించి, "వయసునకుఁ బెద్దవాఁడవు, సకలవిద్యాపారంగతుఁడవు. ధర్మాధర్మవిచక్షణాదక్షుండవు. అనుఁగురాజు కాలమునుండియు నీ చేతిమీదుగ రాజ్యచక్రమును నడపినవాఁడవు. నలగామాదులను, మలిదేవాదులను సమానదృష్టితోఁ జూచినవాఁడవు. నీయట్టివానికి దీర్ఘకోపంబు సనదు. మీరు కోరినకొలఁదిగా రాజ్యమిప్పించుటయేగాక మీ క్రోధస్థానమగు నరసింగభూపతినిఁ గొనివచ్చి మీకు శరణాగతునిగ నొనర్తుము. నీవెట్లుఁ జెప్పిన నట్లులనే మలిదేవా

దులు ప్రవర్తించఁగలరు. కానఁ గాలవశంబునఁ గలిగిన యీ వైరంబును జంపివైచి సహోదరులందైక్యభావమును గలిగించి రణయత్నంబుల విరమించుమ" దని ప్రార్థించుము. ఆతఁడు దయాకలితస్వభావుఁడగుటచేఁ దప్పక విన్నపము సార్థకపరచఁగలఁడు. ఓ ధరణికోటప్రభూ! రాజనీతి దురంధరులగు మీకు నే నెక్కువగఁ దెలుపవలసిన యవసరము లేదు. బ్రహ్మనాయని మన కోరికయెడ సుముఖునిగఁ జేయఁగల భారమంతయును మీపై మోపుచున్నదాన" నని యనియెను. అందులకాతండు "అమ్మా! ఇట్టి యుత్తమకార్యమును నెరవేర్పుపట్ల మేము వెనుదీతుమా? మీ యాజ్ఞనుల్లంఘించినవారమగుదుమేమో యను భయంబున యుద్ధసన్నద్ధులమై వచ్చితిమి గాని యన్నదమ్ముల పోరాటమనిన మాకు మాత్రము ముచ్చటయా? ఉభయపక్షములవారును తమకుఁగల వైరములఁ జంపికొని యైకమత్యమున మెలంగుటచే లోకమెంతయో సంతోషించఁగలదు. తప్పక నీయానతి శిరసావహించి, యీ రాయబారమును నడుపుదు" నని సమాధాన మొసంగి యామె సెలవుఁగైకొని బ్రహ్మనాయని సందర్శనార్థమై వెడలెను.

౧౧

మన మొకతూరి మరల బాలచంద్రుని విషయమును గూర్చి తెలిసికొందము. అతఁడు వివాహానంతరము జనకు

నితోఁ గూడి ప్రవాసమునకు వచ్చినాఁడనియు, అచ్చట బాలమల్లదేవునకుఁ దండ్రియాజ్ఞ ననుసరించి సచివుఁడై యున్నాఁడనియు తెలిసికొంటిమి. బాలచంద్రుఁడు వయస్సు వచ్చినవాఁడయ్యును, బాల్యచేష్టల నింక విడువలేదు. మీఁదు మిక్కిలి వారకాంతాలోలుఁడై తవ విధికృత్యములనే మఱచిపోయెను. భార్యకు యౌవనదశ వచ్చినను నామెతో సుఖభోగంబు లందుటయన నాతనికిఁ గంటకింపుగా నుండెను. రాజకీయవ్యవహారములయందు చూపేలేదు, అతనికి స్వగృహామే దూరమైనప్పుడు మిగత విషయములను గూర్చి మనము విమర్శించుకొననేల?

ఇది యిట్లుండఁ జిన్నప్పటి నుండియు నతనికి బొంగరముల యాట యనిన మిక్కిలి యిష్టము. అమూల్యమగు కాలములో సగము బొంగరముల యాటయందునను, మిగత కాలము వేశ్యవాటిక యందునను గడపుచుండెడివాడు. ఈతని కేడుగురు స్నేహితులు కలరని యీవఱకే మన మెఱుంగుదుము. వారిలో ననపోతు సుగుణశీలుఁడు. బొంగరముల యాట యనినను, వేశ్యాగృహంబుల కరుగుట యనినను నతని కిష్టములేదు. మిగత యారుగురైనను బొంగరముల యాటలలోఁ బాలుగైకొనుచుండెడి వారే కాని రెండవ విషయము వంకకుఁ బోయెడివారు కారు.

వీని వర్తనము తల్లి కేవగింపుగా నుండినను యేమి చేయఁగలదు? బొంగరముల యాటవలనఁ గల నష్టముల

నన్నిఁటినో తెలిపినది. వాటిని జెవినిఁబెట్టకుండుటయే గాక నతిమారాము చేయుచుండెడివాఁడు. వాని పోరు పడఁజాలక, వాని మనంబును ద్రిప్పఁజాలక, వంశాంకూర మీతఁడొక్కఁడే యగుటచేత, మమకారమును ద్రోసివేయఁజాలక మిక్కిలి విలువఁగల బొంగరములఁ జేయించి యిచ్చినది. అట్లిచ్చియుఁ గూడ నేనాటి కానాడే యనేక విధంబుల హితంబుఁ గఱపుచు భారతాది పురాణగాథల నన్నిఁటినో తెలుపుచుండెడిది. ఒక్కొక్కప్పుడా కథలను మాత్రము శ్రద్ధాళుఁడై వినుచుండెడివాఁడు కాని బొంగరములమాట మఱచెడివాఁడు కాఁడు. నయంబున, భయంబునఁ గూడ బోధించినది. ప్రయోజనము లేకపోయెను. అడ్డాలనున్నపుడే బిడ్డలు గాని మీసంబులును గడ్డంబులును వచ్చిన పిమ్మట బిడ్డలు బిడ్డలుగా నుందురా? అనపోతుకూడ చాల పర్యాయములు మందలించి చూచెను. ఆటలపైఁగల శ్రద్ధను రాచకీయ విజ్ఞానార్జనంబున నుపయోగించుమని బోధించెను. ఆ బోధనములు, ఆ మందలింపులు కూడ నాతని వీనులకు విషప్రాయము లయ్యెను.

ఇట్లుండ నొకనాఁడు బాలుఁడు తోడిబాలురతోఁ గూడి బొంగరము లాడుచుండెను. తత్ప్రదర్శనంబును వీక్షించుటకై వేలకొలంది జనంబువచ్చి చేరిరి. అందు స్త్రీలును, బాలబాలికలును గూడ కలరు. ఆ జనమధ్యంబున

బాలుఁడు బొంగరముఁ ద్రిప్పుచుండఁగాఁ బ్రమాదవశంబున నా జనంబులోఁ గూరుచుండిన కోమటి యన్నమ్మ యను నామె మీఁగాలికిఁ దగులుటచే నామె మూర్ఛిల్లినది. జనసమూహములో సలజడి ప్రారంభమైనది. ఎవరికి వారు లోలోన దూషించువారేగాని బ్రహ్మనాయుని యందుఁగల గౌరవాధిక్యతచేతఁ బైకినేమియు ననసాహసింపరైరి. తోడనున్న స్త్రీలయొక్క శైత్యోపచారములవలనఁ గొంతవడికి లేవఁగల్గినదయ్యెను. విచారమునకుఁ దోడుగా నామె కాగ్రహముఁగూడ వచ్చినది. బ్రహ్మనాయఁడేమనుకొనునోయన్న సంశయముఁగూడ నామెను బాధించలేదు. జనసమూహమును జూచి యామె జంకలేదు. బాలుని ముఖమువంకఁ దన తీక్ష్ణదృష్టిని బ్రయోగించినది.

చ. తెగఁడిని పోతుసింగము గ ♦ తిన్ జరియించెడి నీవు కండ్లకే
మగుపడు ? నీ ప్రతాపమవు ♦ రా ! యిటు స్త్రీలపయిన్ సురల్చెదే!
పగఁగొని నీదు తండ్రి రిపు ♦ వర్గము నుక్కడఁగించుచుండ నే
గఁగదలి వానితో నిలువఁ ♦ గావరమెల్ల నడంగదే ఖలా.

అని రోషభీషణంబులగు భాషణంబులతోఁ బలుకుచు, నిష్టమువచ్చినట్లెల్లఁదిట్టి శపించెను. ఆమె దూషణవాక్యములాతనికిఁ గర్ణకఠోరములైనవి. శూలములవలె హృదయమునకు నాటినవి. వెంటనే యామె పాదంబులపైఁ బడియెను. తల్లీ యని సంబోధించెను.

మ. క్షమియింపందగు నాయకార్యము; హృదిన్ ♦ శాంతింపఁబ్రార్థింతు ని
క్కముగానట్టులెయుంటి నింతవఱక ♦ జ్ఞానంబుచే; నీదు వా
క్యములన్ బాటిగఁజేసికొందు: సమర ♦ వ్యాపారముల్ బూని వి
క్రమముల్ జూపు దరాతివర్గమునకున్ ♦ రక్షింపుమాదాసునిన్.

ఆ. వె. కండకావరమునఁ ♦ గన్నులఁగానక
జేసినాఁడనిట్టి ♦ చేతఁదల్లి
బుద్ధివచ్చెనింక ♦ మూర్ఖుఁడనై బొంగ
రంబుముట్టనేని ♦ జంబుసుమ్ము.

అని వినయపూర్వకముగా సమాధానమొసంగెను. వాని వినయగర్భితసమాధానమున కన్నమ్మ యేమియు ననఁజాలకఁబోయెను. ఆకస్మికముగా నాతని హృదయము మాఱిపోయినందుల కచ్చో నున్నవారంద ఱచ్చెరువందిరి. త్రిప్పఁబడిన బొంగరమేమయ్యెనో మఱల నాతండు కనుఁగొనలేదు. మిత్రులెవంకనున్నారో పరికించలేదు. ఇతరాందోళనమాతనికిప్పుడు లేనేలేదు.

ఒక్కనిముసమైన నచ్చోనిలుచుటకిష్టములేదు. అందుచే రయంబున గృహంబునకరిగి యేకాంత స్థలంబునఁ గూర్చుండి "ఛీ! ఛీ! ఎట్టి దుర్మార్గుఁడనైపోతిని! తండ్రిగారి యాజ్ఞ యేమి! నాకీబొంగరముల యాట యేమి! మానవ జీవితమునకాటలు వినోదవ్యాపార లక్షణమైనను, అయ్యది యారోగ్య సాధనములలోఁ బ్రధానస్థాన మాక్రమించినను మితియను శబ్దమును విసర్జించి అహోరాత్రము లాటలాడు

కొనుటకై పరువులెత్తిన ఫలితమూరకపోవునా? పురుషోచిత లక్షవిరుద్ధముగఁ బ్రవర్తించుట యుక్తమా అయుక్తమా యను విచక్షణ ముండవలదా! పద్మనాయక కులంబునఁ బుట్టినందులకు, అందునను బ్రహ్మనాయని పుత్రుఁడనైనందులకుఁ గులగౌరవములకు వన్నెఁ బెట్టవలయునుగాని మచ్చఁ దెచ్చుటయా! పురుషుఁడనైనందులకుఁ గత్తిఁ జేతఁ బట్టుకొనవలయును. స్వశరీర, స్వజన, స్వదేశ, స్వధర్మ పోషణ మొనర్చుకొనవలయును. ప్రభుభక్తి పరాయణుఁడనై మెలంగవలయును. వంశీకుల యశోలతను వర్ధిల్లఁ జేయవలయును. అట్టిస్థితిలోఁ గోమటి అన్నమ్మవలనఁ బొందవలసిన చీవాటులన్నిఁటినిఁ బొందికదా నామనంబునకేను బుద్ధిఁ జెప్పికొనవలసివచ్చినది? నేనువిటకాఁడనని, జూదరినని, కులజులందఱు నన్ను దూరుచుండిరి కాఁబోలు. నాప్రవర్తనము లోకమునకంతకుఁ గంటకముగనే యున్నది కాఁబోలు!

తండ్రిగారి యాజ్ఞననుసరించి, బాలమల్లదేవుని సన్నిధికరుగుచు రాజకార్యనిర్వహణదక్షుఁడనై మెలఁగుచున్నచో నేనిట్టి యపనింద నందకుండెడి వాఁడనుగదా! తెగఁదిని పోతుసింగముగతిన్ జరియించెడి నీదు కండ్లకేమగుపడు" నని గదాయున్నది? అవును. ఆమె మాటలయందసత్యమేమున్నది? నేనుపడుచున్నపాటేమి? నిజముగా నన్నమ్మ నాకుమాతృస్వరూపిణియైనది. ఆ విధంబుగా నామె నన్ను మందలించకున్న నేనింకను దుర్మదుండనై సంచరించెడివాఁడనేగదా! నిజజనయిత్రి నెత్తిని నోరుపెట్టుకొని మొత్తుకొన్నప్పుడు, మిత్రుఁడగు ననపోతనేకవిధంబుల హితంబుఁ గఱపినపుడు, పెడచెవినిఁబెట్టి "పొరుగింటి పుల్లకూర రుచి" యనునటులఁ గోమటి అన్నమ్మదిట్లు నాకమృతవాక్యములైనవి. త్వరితకాలములోఁ బరమదౌర్భాగ్యుఁడనని యనిపించుకొనఁగల్గితిని. కాని మంచివాఁడనని యనిపించుకొనుట కెంతకాలము కావలయునోగదా! అట్లని యూరకుంట తగవా? ఇప్పటికేని బుద్ధిఁ దెచ్చుకొనవలదా? కావున నన్నమ్మ పలికినట్టుఁ దండ్రిగారికి బాసటగా నిలిచినచోఁ గొంతవఱకీ యపకీర్తి నశించఁగలదు. కాని "నీతండ్రి రిపువర్గమును నుక్కడఁగించుచుండె" నని యన్నదిగదా? తండ్రిగారు రణభూమిలో నుండి యున్నచో నెచ్చట క[illegible]రు? ఆ యుదంతంబు నెఱిఁగించువారెవ్వరు? మా తల్లిగారేని "నాయనా! బొంగరముల యాట వలదు. వేశ్యాంగల గృహములకరుగవల" దని మాత్రమే హితంబు గఱపినది గాని తండ్రిగారి యునికిని గూర్చి యించుకేనియు నెఱిఁగించలేదే? తండ్రిగారుకూడ నేదో పనిమీఁదఁ బోయి వచ్చెదను, బాలమల్లదేవునకు బాసటగా నుండుమని చెప్పిరే కాని రణోద్దేశమెఱింగించరైరి. నేటివఱకుఁ దన హితము నాలించనైతినని తల్లిగారాగ్రహపూరితులై యుండ నామెతో నేమని తలయెత్తి

పలుకరించఁగలను? పలుకరించక తప్పునా? మాతృదేవికన్న నెక్కుడగు వస్తువు మానవజాతికి ప్రపంచమున నున్నదా?

గీ. వరుసగా నవమాసముల్ ♦ భారమనక,
మోసి, కని, పెంచి పెద్దను ♦ జేసినట్టి
తల్లిగాక మఱెవ్వరీ ♦ తరుణమందు
దరికిఁ జేరుతురిట్టి పా ♦ తకుని నన్ను.

అన్నమ్మ బాగుగా బుద్ధిఁ జెప్పినది. ముందౌన్నత్య దశకుఁ గారకురాలైనది. నా పాపపుంజములఁ బటాపంచలుగ నొనర్చినది. సదాచారకుడ్యమునకు గట్టి పునాది వైచినది. పోతుసింగముగతిఁ జరించెడి వారలకుఁ బాగరడఁగిపోవు మార్గముఁ జూపినది. ఆమె వాక్యము లక్షలక్షలు విలువ సేయఁగలవని తలంచుటలో నతిశయోక్తియే లేదు.

ఓ అన్నమాదేవి! "వైశ్యులు వట్టి పిఱికివారుసుమా" యని భరతఖండంబున వ్యాపించియున్న లోకోక్తిని నీవు మొదలంట నాశనముఁ జేసి భారతాంగనల ప్రఖ్యాతిని నిలిపి నందులకేను నీపాదారవిందములకు వందనసహస్రము లర్పించుచున్నాను.

తల్లిగారైనను నాయనగారున్న తావును దెలుపును గాని రణభూమి కేను పోవుటకు సమ్మతించునా! ఇంతవఱకుఁ గత్తిఁబట్టి యెఱుంగని నేను వీరవిహార మొనర్తు ననిన నామె విశ్వసించునా! ఎట్టి దురాచరణపరాయణుఁడనైనను లేక

లేకఁ గలిగినవాఁడను నేనొక్కఁడనే యగుటవలన నామె నన్ను విడుచుటకు సమ్మతించదు. ఒకవేళ సమ్మతించుననుకొందము. నాతోఁ గూడ వచ్చువారెవ్వరు? ఏల లేకుందురు! ప్రియమిత్రు లుండిరిగదా!

ఇదివఱకెల్ల ననపోతు మాటలఁ ద్రోసివైచినవాని మొగమిప్పుడు చూడవలయునా! ఏమనునో! ఆతఁడు సద్గుణశీలుఁ డగుటచే నేమియుననఁడు. నేనిట్టి యుత్తమమార్గమున నడుగుఁ బెట్టినందులకు సంతసించును. సర్వవిధముల బాసటయగును. ఊరక నాలోనేనే వితర్కించుకొనుచుఁ గాలయాపన మొనర్చుటకన్న జనయిత్రిసన్నిధి కేగి గడచిన విషయమునకు క్షమాపణముఁ జెప్పికొని కర్తవ్యమునకుఁ గడంగుటయే శ్రేయ" మని యనేకవిధంబులఁ దలపోసి నిజజనయిత్రి కడకుంబరువెత్తెను.

"అమ్మా! నాతోఁ గొంత తడవు సావధానముగ మాటలాడుమమ్మా!" యనెను. బాలుఁడెన్నడు నట్టులన్నవాఁడు కాడు. తల్లికాశ్చర్యము జనించినది. "నాయనా! సావధానముగ మాటలాడవలసిన విశేషములున్నవా" యని ప్రశ్నించెను. ఆతండవుననెను. తల్లి యొకచోఁ గూర్చుండి "కుమారా! ఆ విశేషములెవ్వియో మాటలాడఁగోరెద" ననెను. బాలుఁడు తల్లికిఁ బ్రక్కఁగాఁ గూర్చుండి "జననీ! నే నన్నమ్మ యనెడి వైశ్యాంగనయొక్క చీవాటులతోఁ బవి

తుఁడనైతిని. సుగుణశీలుఁడనైతిని. బొంగరములయాటకుఁ దిలోదకములు విడచితిని. అమ్మా! నే నిట్టివాఁడనగుట మీ కందఱకు సంతోషదాయకమే గదా" యనెను.

"తండ్రీ! చెరుపుఁగల్గించు పనులను విరమించుట సంతోషముగదా" యని మైత్రాంబ యనెను. అమ్మా! ఆ యమ్మ నన్ను "ఓరీ! పోతుసింగమువలె బలిసి, కన్నులఁ గానక సంచరించెడి నీ కావరము స్త్రీజనంబుపైఁ జూపించుట కన్న రణరంగమున శాత్రవావళిని నుగ్గాడుచున్న నీ జనకునకుఁ దోడుగా నిలిచిన నీతీటయంతయు నడఁగిపోఁగల" దని యనెను. "తండ్రీ! బొంగరముల యాటలలో ననేక ప్రమాదములు సంభవించును సుమా" యని నీవు నాకు హితంబుఁ గఱపినపుడు విననైతిని. మిత్రరత్నమగు ననపోతు నిందాస్పదంబును, హానికరంబును నగు నీ యాటను మానుమని బదింబదిగ వెంటాడి ప్రబోధించినపుడు ననేమిరా యంటిని.

నేఁడు కోమటి యన్నమ్మ మీఁగాలికా బొంగరము తగులుటచే నందువలనఁ గలిగెడి హానిఁగూర్చి స్వయంబుగా నెఱింగితి. తత్ఫలంబు ననుభవించితి. ఇట్టి బుద్ధి తక్కువపనుల నికఁ జేయననియుఁ బ్రమాదజనితమైన నా యకార్యము నను మందలించుమనియు నామెను బ్రార్థించితిని. ఆమె యాజ్ఞను శిరసావహించి వీరపురుషలాంఛనమగు ఖడ్గంబును ధరించి కదనరంగంబున కుఱికి శాత్రవారణ్యదావాన

లుండనై మెలంగెదఁ గాన నా తండ్రిగారెందున్నవారో? యెవరితో రణకేళి నొనరుచున్నవారలో తెలిపి పుణ్యముఁ గట్టుకొ" మ్మని బలికెను.

"తండ్రీ! దురాచార విసర్జనము సంతోషదాయకమైనదే. వీరపురుషోచిత కృత్యంబుల నాచరింప బుద్ధి జనించుటయు మా కందఱకానందకరమైనదే. కాని,

ఉ. బాలుఁడవీవు యుద్ధముల • పద్ధతి నేర్వఁగ లేదు ; జూడఁగాఁ
జాలవు నెత్తురుకాల్వలును • జచ్చినవారి శవాలఁ జూడఁగాఁ
జాలవు గృధ్రజాతి యట • సల్పెడి కృత్యము లెల్ల నిల్వఁగాఁ
జాలవు వీరవర్గమట • సల్పెడి వీరవిహారమో సుతా.

గీ. శత్రువులు నిన్నుఁ జూచి వై • షమ్యమూని
యెంతలైనఁ జేయఁగ సాహ • సింతురచట
నందఱును నేదొ పనియందు • నమరియుండ
నిన్నెవారలు చూతురు • కన్నకొడుక.

కదనరంగంబనిన మాటలా తండ్రీ! ఇచటఁగలసుఖంబులచ్చటరావు. అచట మిత్రులుండరు. నిలుచుటకు సరియగు నీడ యుండదు. వేళకన్నంబు దొరకదు. యెదిరిపక్షమువారందఱును జుట్టుప్రక్కలనే యుండుటచేఁ గంటినిండ నిదురయుండదు. మదగజ ఘీంకారములతోడ, హయహేషలతోడ, శత్రువుల హాహాకారములతోడ, నెడతెఱిపి లేని రణభేరీలతోడ, భీభత్సయుతమై కానుపించు రణరంగమునకు ముక్కుపచ్చలారనివాఁడవు, యింతవఱకు రణమనెడి

శబ్దమే వినియెఱుంగనివాఁడవు, నీవు యుద్ధమున కరిగెదవా? తండ్రీ! నా మాట వినుము. నీతండ్రిగారు త్వరలో రానై యున్నారు. వారు వచ్చుదనుక నీకు నియోగించిన కార్యముల నతి శ్రద్ధాళుఁడవై నిర్వర్తించి మెప్పులందు" మని బుజ్జగించుచు సమాధానమిచ్చెను.

"అమ్మా కోమటి యన్నమ్మ యన్నటుల

గీ. కొదమ సింగంబు చందానఁ ◆ గూరుచుండి
యుండుటకు నీమనంబెటు ◆ లోర్చెనమ్మ
అందఱకుఁ గంటకుఁడనౌచు ◆ ననుదినంబు
నేను మెలఁగుచుండుటె నీకు ◆ యిష్టమమ్మ.

గీ. సకల ధర్మంబులెఱిఁగియు ◆ జనని! నీవు
ప్రాకృతాంగనలటు నేలఁ ◆ బలికెదమ్మ.
శాశ్వతమె కాయమును, గల్మి ◆ చక్రవర్తు
లారుగురుకీర్తిఁ గైకొంట ◆ లరయవమ్మ.

గీ. మరణము సమీపమున నున్న ◆ తఱిని విపిన
వాసమున నున్న మందిరా ◆ వాసినగుచు
నున్నఁ దప్పదుగద! యిటు ◆ లుత్సాహంబుఁ
బాడుచేసినఁ గల్గు లా ◆ భంబదేమొ,

గీ. రణమునం జచ్చితేని స్వ ◆ ర్గంబుదొఱకు
చావకుండెద నేని నా ◆ శత్రుగణము
మామకపరాక్రమం బెట్టి ◆ మహిమఁ గలదొ.
యెఱిఁగి కీర్తింపకే నేను ◆ వెఱువనేల?

అనుచు నామెకు వీరధర్మమును గూర్చి యెంతఁగనో యుపన్యసింప నామె చేయునదిలేక నత్తగారగు శీలమ్మచేతఁ

గూడ మందలింపజేసెను. అట్లయ్యును బాలుండు తన పట్టుదలను విడువలేదు, "మీరందఱును రణభూమి భీభత్సముగా నుండునని చెప్పుచు నన్ను భయపెట్టఁ జూచుచున్నారు. మానవజన్మమెత్తిన వానికి సహజాలంకారముగా నుండవలసినది ధైర్యము. ధైర్యము ననుసరించువానికిఁ బ్రాయముతో నిమిత్తములేదు. సహజ ధైర్యమును విడనాడక, సకల భారంబును భగవంతునిపై మోపినవారి కెట్టి దుర్ఘటకార్యమైనను తృణప్రాయముగనే తోఁచును. మున్ను ప్రహ్లాదుండు సహజంబగు ధైర్యమును వీడక భగవంతుని నమ్మిచరించి విజయుఁడయ్యెను. అది యెట్లుండెనిందు:-

గీ. బాలుఁడై కాదె మున్ను ప్ర ◆ ద్యుమ్నుఁడనెడి
బాలుఁడు రణాంగణంబున ◆ వైరివరుల
నుగ్గునూచఁగఁ గావించె ◆ నూతనంబె
భారతరణంపుకథ తెల్లు ◆ లారమీకు.

గీ. దుర్గమారణ్యమునఁ జేరి ◆ ధ్రువుఁడు బాల్య
దశనెకా ధైర్యమూతగాఁ ◆ దపమొనర్చి
విజయలక్ష్మి నార్జించెను ◆ వినమె మనము
వాని కథ యెంతలో మఱప ◆ వచ్చె మీకు!

అనుచు నెందఱి కథలనో యుదాహరణంబులుగాఁ దెలిపెనే కాని విముఖుఁడు కాలేదు. నిరుత్సాహము జెందలేదు. పట్టుదలను వీడలేదు. పాపము వారేమి చేయఁగలరు? ఐతాంబ "నాయనా? నీవు మా మాటల నాలింపవైతివి.

ఒక్క కుమారుండవు పుట్టినందులకు మేమెంతయో సంత
సించుచుండ నీకిట్టి విపరీతంపుబుద్ధి పుట్టినది. దైవము మమ్మేమి
చేయనున్నాఁడో గదా! తండ్రీ! పోయెడివాఁడవు నీభార్యతో
జెప్పి మఱియుఁ బొ" మ్మని పలికెను.

ఆతఁడందులకు సమ్మతించి తల్లికడ సెలవుఁగైకొని
పోవుచు మార్గమధ్యంబునఁ దన యుంపుడు కత్తెయగు
శ్యామాంగి యను వేశ్యయొక్క గృహంబున కేగెను.
శ్యామాంగినే సబ్బాయి యని కూడఁ బిలుతురు. ఈతండు
వేశ్యయింటి కరుగఁగనే యామె తన హావ, భావ, విలాస
ములచేత నాతని సంతోషపారవశ్యునిగ నొనర్చెను. ఆమె
మాయలకు లొంగి తన కర్తవ్యమునే మఱచిపోయెను. కాని
కొంత తడవునకు జ్ఞాపకమునకు వచ్చినది. యుద్ధప్రయాణ
వార్త నామె కెఱిఁగింప, సహజముగ వేశ్య యగుటచే లేని
వలపుల వర్షించి యాతని ప్రయాణమునకు విఘ్నములు
గల్గించుటచే నాతండామెకు ద్రవ్యభూషణాంబరముల నొసంగి
తృప్తిఁబరచి బయలుదేర నుంకించుచుండెను.

ఇంతలో ననపోతు వచ్చెను. ఈతఁడెన్నఁడీ యింటి
వైపునకు వచ్చినవాఁడు కాఁడు. వేశ్యమాయకు లోఁబడి తన
కర్తవ్యమునే మఱచియున్నాఁడని తగు రీతిని మందలించు
టకై వచ్చెను. ఏకాంతస్థలంబునకుఁ గొనిపోయెను. కను
లెఱ్ఱచేసెను. "ఓయీ! కండకావరము కన్నుల కెగఁదట్టి

[illegible] బోధలు. యుద్ధము [illegible] బోలు.
[illegible] వేశ్యల [illegible] భోగంబున
[illegible] సించి, [illegible] బుద్ధి [illegible]
[illegible] ఇహపరంబుల [illegible]
గౌరవము [illegible]
[illegible] వ్యసనముల [illegible] చేసితివి.
[illegible]
[illegible] లేక [illegible] తివి.
మానాభిమానముల [illegible]
దను వీటఁ బుచ్చుటకే వాని కొడుకువై పుట్టితివి. నిన్ను నమ్మి
రాజ్యవ్యవహారములన్నియు నీపైఁ బెట్టినందుల కొక్క
నాఁడైన రాజమందిరమున కరిగి ప్రభుని దర్శింపవైతివి.
ప్రజల గోడాలింపవైతివి. పోనిమ్ము. తండ్రిగారికి బాసటగా
రణముఖంబునఁ జొరఁబడి పద్మనాయక కులపౌరుషమును
జూపవైతివి. ఈ విధంబుగా నిరర్థకపు బ్రతుకు బ్రతుకుచు
నెన్నిదినంబులు జీవింపఁ దలంచితివి? కోమటి యన్నమ్మ
[illegible] బుద్ధివచ్చినదని తలంచితిని గాని మాతలంపు నిర
ర్థకమైనది. చాలు జాలు లెమ్ము. ఇంతటనైన నీ చెడుబుద్ధిని
మరలు [illegible] మ్ము. పరాక్రమజీవనులగు వారి [illegible]
[illegible] నొక్కఁడని యనిపించుకొమ్మని యనేకవిధంబులుగా
గట్టిగా మందలించెను.

ఆతని మందలింపుల కేమియు సమాధాన మొసం గలేదు. తలవంచుకొనియెను. మఱల శ్యామాంగి మొగముఁ జూడలేదు. ఆమెతో మాటలాడలేదు. ఆమె కేమియుం జెప్పలేదు "మిత్రిమా బుద్ధివచ్చిన" దని చివాలున నస్థానం బునుండి లేచెను. అనపోతుతోఁ గలసి వెడలుచుండెను. దారి మధ్యంబున నెదురువచ్చిన వారికెల్ల నక్కసన యొంట నున్న గూభరణాదుల దానపూర్వకంబుగా నొసంగెను:— మఱల గృహంబున కరుగలేదు. తిన్నఁగాఁ దన మామగారైన గండు కన్నమనాయని యింటికిఁ బయనమయ్యెను.

౧౭

ఇది యిట్లుండ నైతాంబ తనకుమారుని నిష్క్రమణా నంతరమున కన్నమనాయని యింటికరిగెను. కన్నమనాయని భార్య రేఖాంబ. ఆమె సోదరీమణులగు భీమమ్మ, యాచమ్మ, చంద్రమ్మ, లక్ష్మమ్మలుగూడ నక్కడనేయున్నారు వియ్యం పురాలు యింటికి వచ్చినంతనే రేఖాంబ గౌరవపూర్వకంబుగా లోనికిఁగొనిపోయి యుచితాసనంబునఁ గూర్చుండఁబెట్టి కులా చారముల ననుసరించి మర్యాదల నన్నిఁటిని నడపెను. ఆమె యెందులకు వచ్చినదో యెవ్వరికినిఁ దెలియదుగాని మాంచా లకుఁ దెలియును. మాంచాల యసామాన్య. రేఖాంబ తన సోదరీమణులఁ బిలచి మైతాంబకుఁ జూపెను. వారును వీరును దమతమ గౌరవములఁ జూపికొనిరి.

ఇంతలో మాంచాల యొకగదినుండి వీరున్నతావునకు వచ్చి గౌరవపూర్వకంబుగా నత్తగారికి నమస్కరించినది. అప్పటనే కూరుచున్నది. ఆమె యందరిలోను నిర్భయ ముగ రేఖాంబతో "తల్లీ! అత్తగారు వచ్చిన కారణము మీరెఱుంగరు కాఁబోలు. నాభర్తగారు రణమునకుఁ బోవ నుద్యుక్తులై త్రోవమధ్యంబున నన్నుఁ జూచి పోవలయునని యు, నాయనుమతిని గైకొనవలయుననియు వచ్చుచున్నారు.

వారి ప్రవర్తనమును గూర్చి నేనన్యథానూహించి యగౌరవముగాఁ బ్రవర్తించెదనేమో యని తలంచి యట్లుం డకుండ నాదరణముఁ జూపుమని నాకుఁ జెప్పవలయునని వచ్చినారుసుమా" యనిపలికెను. అచ్చట నున్న వారందఱును నివ్వెరపడిరి. ఐతాంబ "తల్లీ! నీవు పలికినదంతయు యదా ర్థమే" యనెను. అందులకు మాంచాల "అత్తగారూ! భర్త గారెంత యవినీతులై వర్తించుచున్నను వారియెడల నేనాగ్ర హముఁ జూప నర్హురాలనా? తమసెలవుప్రకార మట్లనే యాచరింతు" నని సమాధానమొసంగ నామె యెంతయు సంతసించి వియ్యపుఁ గుడిచి మఱల నిజగృహంబున కరిగెను.

ఈమె వెడలిన కొంతసేపటికే బాలచంద్రుఁడు కన్న మనాయని యింటికివచ్చెను. ఎన్నడురాని యల్లుఁడు, నిరంత రమును శ్యామాంగియింటఁ గాలంబుఁ గడిపెడి యల్లుఁడు, వివాహమైనదాది భార్య ముఖారవిందమెట్టిదియో చూచి

[illegible] యట్లుండు, [illegible] హెచ్చరించిన
[illegible] సమాధానమిచ్చిన [illegible]
[illegible] వచ్చిన [illegible]
[illegible] తిరిగి [illegible]
[illegible] దినంబులనుండి [illegible]
[illegible] గలిగెను [illegible]
[illegible] విందులు [illegible]
[illegible] కన్నమనాయుని [illegible]
[illegible] విపరీతముగ [illegible] చుండిరి.—

ఇది యిటుండ, రేఖాంబ తన సోదరీమణులచేత మా[illegible] చాల కలంకారము జేయించుచు దాను అలుని గౌరవములందు మగ్నురాలై యున్నది. మాంచాల భర్తృవియోగముచే నిన్నిదినంబులనుండియు సరియగు నిద్రలేక, రకరకముల చీరెలు సింగారించక, భూషణంబులన్నిటిని భ[illegible]ముగా బెట్టెలో దాచి, వేళకు దిండి గైకొనక, నాభగవంతుని నారాధించుకొనుచు నేదో విధంబుగా గాలంబు గడపుచున్నది. అట్టి మాంచాల తనభర్త యాగమనంబు నెఱింగి పొందినయానందమున కంతులేదు.

[illegible] కల్యాణము [illegible] నవరత్నము [illegible] భూషణంబుల [illegible] కురులకు [illegible]

[illegible] కొన్నది. పన్నీట జలకమ్మాడినది. కస్తూరిబొట్టు బెట్టి[illegible] నది. పడక[illegible] జక్కగా నలంకరించుకొన్నది. [illegible] బాలుడు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] అక్కటా! [illegible] [illegible] [illegible] [illegible] తలిదండ్రుల [illegible] [illegible] విధముగా [illegible] [illegible] భార్యలను [illegible] [illegible] తన [illegible] [illegible] "[illegible]" [illegible] భర్త [illegible] జేసికొనెను. బాలుడు నిజ[illegible] మాంచాల యెవరో యిప్పుడా [illegible]

తనికి జ్ఞాపకములేదు. బాంగరము లేమూలఁ బడియు
న్నవో మఱచినాఁడు. కార్యమప్పుడె కడన విషయమునాతని
హృదయమునందే లేదు. మిత్రులెందున్నారో స్మరణయుండే
లేదు. రాత్రింబవళ్ళు మాంచాలతోఁ గిడియే లోకంబని కాలం
బు గడపుచున్నాఁడు. యుద్ధవిషయము మాంచాల యెఱింగి
యుండియుఁ జెప్పమాపి యేమి చేయఁగలదు? జ్ఞాపకము
నకుఁ దెచ్చిన యేమి యనకొనునో యని భయము. అట్ల
య్యును కార్యము మించిపోవుచుండుటచే నామె సాహ
సించి యుద్ధవిషయమును జ్ఞప్తికిఁ దెచ్చెను. అంతియేగాక
"నాథా! నేనెక్కడకుఁ బోయెదను? మనమున్నంతవఱకీ
భోగము లెక్కడకుఁ గదలవు. రణము మాత్రమనుకొన్న
నప్పుడు వచ్చునదికాదు. వెలకు లభించునదికాదు. వీరపురుషు
లైన వీరే ఖడ్గధరులై యరికులారణ్యవిచ్ఛేదన మొనర్ప
కున్న మమ్ముఁ జూచి యాదరించువారెవ్వ" రని యేమేమో
హితంబుఁ గఱపుచున్న సమయమునకే బాలుని ప్రియ
మిత్రులలో ననపోతు తక్క మిగతవారందఱును ఖడ్గ
పాణులై వచ్చి కన్నమనాయని యింటిముందు నిలిచి, పెద్ద
బొబ్బలిడసాగిరి. వీరి కేకల నాలించి బాలుండు క్రోధా
రుణ లోచనుండై బయటకువచ్చి యొరనుండి ఖడ్గంబును
బెఱికి వారిపై కుఱుక వారందఱును "ఓరీ! పరమపవిత్రుఁ
డగు బ్రహ్మనాయని కుమారుండవై పుట్టి హేయభయలజ్జా

లేశములేక, నా బాల్యమిత్రులమగు మాపై కుఱుకుచుం
టివా? నీమఱా! నీపౌరుషసాహసంబులు గోమటియన్నమ్మ
పైననా, నీ శౌర్యాభిలాషులమగు మాపైనను జూపించి
తివా? ఇదియేనా నీ మగతనము? ఇదియేనా పద్మనాయక
కుల విక్రమము? నీ మూలమున వెలమకులంబున కపకీర్తి
వచ్చుచున్నదే! శాత్రవులతో రణకేళిసల్పుట భారముగాఁ
దోఁచి, భయపడి యంతఃపురమునఁ జొచ్చి యిల్లాలితోఁ గులు
కుచుఁ గూర్చుండినదే గాక, మానాభిమానముల మంటఁ
గలిపి యెట్టి సాహసమున కుపక్రమించితివి? గాజులఁ దొడి
గించుకొంటివా? రిపువీరులు స్వబలంబుల నాశన మొనర్చి
రాష్ట్రమంతయు నాక్రమించినప్పు "డలో లక్ష్మణా" యని
మాలుబిడ్డలతో నరణ్యములపాలై పోవుటకే నిశ్చయించు
కొంటివి కాఁబోలు. ఛీ! ఛీ! ఎంత హీనుఁడవైతివి? ఇఁక
నైనఁ గత్తి నోరలోఁ బెట్టుము. మేమెవ్వరమో తేటపాటి
మాడుము. కాఁగల కార్యమేమియో యోచింపుము. పయ
నము గమ్ము. నీవు వధియింపవలసినది మమ్ములను కాదు.
వారు వేఱుగా నున్నారు. మన కటారధారలకు బలియగు
టకు సంసిద్ధులై యున్నారు. ర" మ్మని వేవిధంబులగు
పోటుమాటలతో వాని మనంబును నొప్పించిరి. తాను సాహ
సించిన కార్యమునకుఁ దానే పశ్చాత్తాపమంది రయంబున
భార్యకడకుంజని చేతనున్న కటారిని భార్యచేతికీయ నామె.

ముఖంబునం జెక్కునవ్వు తాండవింప భర్వంకం జూచి,

రతిరాజసౌందర్య ♦ రణరంగధీర
...మల బాంధవతేజ ♦ కరుణాలవాల
కుసుమాకరనయన ♦ కీర్తి...
రవికాంతియుతుండవై ♦ రంజిలుచుండి
యలవోక పగతుర్ ♦ మనుజాలతో...
శాత్రవనిర్జయంబు ♦ సమకూరుమీకు
నిరయాయుధము వడి ♦ నిచ్చును జయము
కలుగుగాక బువన మీకు ♦ ఘనకీర్తులమరు.

అని తనభర్తనాశీర్వదించి యాకతని మాటల నోసంగెను. అటనుండి బాలుండు బయలుదేరి తిన్నగాం దల్లి యొద్దకువచ్చి యామె యాశీస్సులం బడసి తనయునింగని చ్చాలి మెన ననపోతును రప్పించి వానికి కొన్ని మాటలం జెప్పి శ్యామాంగి యింటికిం బోయి యచ్చట పాటించవచ్చిన రత్నాలహారంబును దెచ్చిపెట్టుమనెడి మిషతో నాతని బంపి మిగత స్నేహితులతోం గలసి రణరంగమునకు నడచుచుండెను. తోవలోనున్న నలగొండ శిఖరమ్ముపై కట్టిన రణరం

గావలెనని యొనర్చి వెంటనున్న దోర్నిని సహాయముగ నచ్చటి పరిస్థితులన్నిటిని గ్రహించి త్రిపురాంతకము, గిరికిపాడు మేళ్ళవాగుమీదుగా గార్యమపూడికిం వెడలుచుండెను.

౧౩

బాలుని మనోభీష్టము ననుసరించి యనపోతు శ్యామాంగి గృహంబునకుం జని యాతడు చెప్పిన కార్యమునకుం దొరకొనెను. శ్యామాంగి తన వాక్చమత్కారములం బ్రయోగించి యనపోతును శతవిధంబుల విషమపరీక్షల సేయం దొడంగెను. కాని చలించలేదు. నిర్భయుండుగ నా పరీక్షం యందామె నోడంబుచ్చి తన కార్యమును సాగించుకొని బాలుడు ప్రయాణము కాకమునుపే వానిని గలియవలెనని తొందరపాటున వాని గృహంబున కరిగెను. కాని బాలుండేడి? లేడు. బాలుని మనోభిప్రాయమును గ్రహించెను. చేసిన మోసమునకు వగచెను. అనేక విధంబుల నిష్ఠురాలాపముల నాడెను. కాని యేమి ప్రయోజనము! భావికర్తవ్యమును గూర్చి యాతడు యోచింపసాగెను. ఇది యిట్లుండగా.

బాలచంద్రుడు మిత్రులతోం గలసి యుత్సాహావంతుండై కార్యమపూడికిం బోవుచున్నను ననపోతు వెంటలేకపోవుటంగదా యున్న విచారము మాత్రమాతని విడువలేదు. కొండొక మిషంగల్పించి యనపోతును మోసపుచ్చిన విషయమాతని హృదయమునం జేరి బాధింపం దొడంగెను. అందుచే

సనపోతున కుత్తరము వ్రాసి వీరమేడపికిఁ బోవు పాంథుఁ డొకఁడు దొరకఁ వానిచేతికిచ్చియంపెను. ఆ పాంథుఁడును న్యాయబుద్ధిఁ గలవాఁడగుటచే నుత్తరమును నిర్లక్ష్యగతిఁ జూడక అతి జాగ్రత్తగా సనపోతున కందించెను.

అనపోతా లేఖను జదివి కొనెను. మొదలునరికిన యరఁటికంబమువలె నేలఁగూలెను. "మిత్త్రమా! ఆ బాల్యమిత్త్రుఁడనగు నన్నె మోసగించితివా! ఇటులొనర్చుటకు నీ చేతము సమ్మతించినదా? అన్నా! నీ చెయ్దములు నాకేగాకఁ బ్రజలందఱకును గంటకింపుగ నుండుటచేత ప్రాణమిత్త్రుఁడవని యెప్పుడప్పుడు మందలించుటచేతఁ గలిగిన ఫలితమా యిది? సఖా! బ్రాహ్మణుఁడ నగుటచేఁ బౌరుషము లేదనుకొంటివా? నేను వెంటనున్న నీ ప్రవర్తనమునకు బాధకరముగ నుండుననుకొంటివా? మొడతెగకఁ జాలకాలము నుండి వర్ధిల్లుచున్న స్నేహలతను మొదలంట నాశనముఁ జేసితివే? అయ్యో! నీ వియోగము నా ప్రాణవాయువులకు మితిలేని బాధ నొసంగుచున్నది. నిన్ను విడచి, మన మిత్త్రులవిడిచి యింకను జీవించఁగలనా? బాలచంద్రా! ఈ విధంబుగా నన్ను భూమిపై నూకలు లేనివానిగ నొనర్చితివా? ఎట్టి పిఱికివాఁడనైనను నీతోడఁ జనుదెంచి రణరంగమున నీవొనర్చు వీరవిహారమును గాంచి యానందించవలయునని గంపెడంతాశఁ బెట్టుకొంటినే? నా యట్టి పరమమిత్త్రునితో

నసత్యముఁ బల్కుదువని కలలోనైనఁ దలంచనైతిని. ఛీ! ఛీ! యిట్టి వ్యర్థంబు బ్రతుకు బ్రతుకనేలనని పలు తెఱంగుల దురపిల్లుచు నెవ్వరెన్ని విధంబుల నోదార్చినను దన విచారమును మఱువఁజాలక నాచింతతోడనే మంచముఁ బట్టి రెండుమూఁడు దినములలోనే యీప్రపంచమును వదలెను. ఆహా? ఏమి యితని మిత్త్రవాత్సల్యము! మిత్త్రశబ్దమునకు వీని నాదర్శముగాఁ గొనినచో సరియగు నిర్వచనము రాఁగలదు.

గీ. కలిమి లేముల రెంటినొ ♦ క్కటిగఁ గాంచె
నెంచియెప్పుఁడణఁగఁజరి ♦ యించుచుండు
సుంత నొచ్చిన నీభువి ♦ యంత మునిఁగి
పోయెనని దుఃఖవారాశి ♦ మున్గుచుండు
సాయమురవంత పొందిన ♦ జాలఁజేసి
ముదముతో నందఱకుఁ జెప్పి ♦ పొంగుచుండు
నాగతిఁ జరించు ననపోతుఁ ♦ డతనిహితుఁడు
వదలిపెట్టి పోయిన నెట్లు ♦ బ్రతుకఁగలఁడు.

నిరంతరవిద్యాప్రియుఁడు, నిరాడంబరవృత్తిఁ గలవాఁడు, సతతసత్కార్యదీక్షాపరతంత్రుఁడు; పరాంగనాపేక్షావిరహితుఁడు, శాంతిశమాది సద్గుణ గరిష్ఠుఁడునగు ననపోతు మరణమాతని యుత్తమచారిత్రమును కథారంభము నుండి పఠించుచున్న మనకే మితిలేని విచారమును గూర్చుచుండ నీమహానీయుని బుత్త్రునిగాఁ బడసిన తలిదండ్రుల దుఃఖమును గూర్చి వర్ణింపవశ్యమగునా?

తలిదండ్రులు బాలునకు ననపోతునకుఁ గల మైత్రి యెట్టిదియో బాగుగా నెఱింగియున్న వారగుటచేతను, దమతోడివహానముగ విలపించు వాఁడాతఁడొక్కఁడే యగుటచేతను నాతనిమరణవార్త బాలునకు వేగిరముగా నెఱుంగఁ జేయఁగోరి యాతని జన్నిదమును నానవాలుగ నొసంగి వీర మేడపి యంతఃపురరక్షకురాలుగ బ్రహ్మనాయనిచే నియోగింపఁబడిన మాడచిని కార్యమువూఁడికంపిరి.

౧౪

అచటఁ గార్యమపూడిలో విశేషములను గ్రహింతము. కోటకేతరాజాదులు నాయకురాలి యాజ్ఞపైని బ్రహ్మనాయని సందర్శించిరి. ఆతండు వీరి నందఱను సగౌరవముగా నాదరించిన యనంతరమున రాయబారసంఘాధ్యక్షుఁడగు కేతరాజు "దేవా ? బ్రహ్మనాయఁడా ! రాజనీతి దురంధరుఁడవు. వైష్ణవభక్తాగ్రేసరుండవు. భవదీయ యసమాన ప్రతిభావిశేషములు లోకమునకు నూతనములుకావు. ధర్మాధర్మవిచక్షణాదక్షుండవు. ఆర్తత్రాణపరాయణుఁడవు. శాంతిశమదమాది సద్గుణంబులచే విరాజిల్లువాఁడవు. నలగామాదులు మీయెడ నపచారులని మేమెఱుంగుదుము. మీరు నరసింగభూపతిపైఁ గత్తిఁ గట్టితిరనియు నెఱుంగుదుము. అలరాజుని జంపిన పగమీయందఱకుఁ గష్టభూయిష్టమై యుండుట సహజమే. రణభారంబు వహించుట యుభయపక్ష

ములవారికిని నష్టదాయకమే యగుటంజేసి యీ యుద్యమమును విరమించుఁడని మా ప్రార్థనము. అట్లొనర్చితేని లోకము సంతసించును. మీకీర్తి దిగంతముల వ్యాప్తము కాఁగలదు. మీరెప్పటివలె మాచర్లభాగమును ముదంబుతోఁ బరిపాలించుకొనవచ్చును. ఉభయప్రభుత్వంబులొక్కటిగా నున్నచోఁ బగతురు మీవంకఁ దలయెత్తి చూడఁజాలరు. ఆచంద్రతారార్కముగా మీ ప్రభుత్వము విలసిల్లఁగలదు. పలనాటిసీమరాజుల పరిపాలనావిశేషములు చరిత్రాత్మకములగును. స్వర్గంబుననున్న యనుఁగురాజాత్మకు శాంతి చేకూఱును. సచివాగ్రణీ ! అనుఁగురాజు మేనునుఁద్యజించు కాలమునఁ దన కుమారుల నందఱను నీ చేతిలోఁ బెట్టెను. అందుచే నుభయపక్షములవారును సమానులే. గడచినవాటిని మనంబున నుంచుకొనక, నింతటితోఁ గక్షలను విసర్జించుకొని సర్వజ్ఞుఁడవైన నీవు యిరుపక్షములవారికిని నైకమత్య మొడఁగూర్చి మాకందఱకానందముఁ బ్రసాదించుము. మీపక్షమువారి కాగర్భశత్రువైన నరసింగును గొనివచ్చి పాదంబులపైఁ బడవైచి శరణమనిపించెదము. శరణాగతరక్షణబిరుదాంకితుఁడవను మేటిబిరుదమును గాపాడుకొను తరుణమిదియే. మా మొఱాలించి సంధికార్యనిర్వహణధౌరేయుఁడవు క" మ్మని తన సందేశమును విన్నవించెను.

బ్రహ్మనాయఁడు వారిసందేశమును సావధానచిత్తుఁడై యాలించి "ధరణికోటప్రభూ ! కేతరాజాహ్వయా ! యుద్ధానర్థముల నెఱింగియే, చేసిన యొగ్గుల స్ఫురణకుఁ దెచ్చికొనకయే, లోకమునకు వెఱచియే, ధర్మబద్ధులమై యొకసారి కాక రెండు పర్యాయములు రాయబారమంపితిమి. మేమింతు తొందరపడినదేమియుఁ గాన్పింపదే ! జననాశనమునకు, బంధునాశనమునకు, ద్రవ్యనాశనమునకు, మేము మాత్ర మొడిఁగట్టుకొనవలయునని వాంఛింతుమా? మేము శాంతము వహించినను శత్రుత్వమును వహించిన వారూరకుందురా? మేమైనను శాత్రవులు పైకివిజృంభించినపుడే మాయొఱలనుండి ఖడ్గంబుల దూయుదుము. మా శౌర్యసాహసంబులఁ జాటుదుము. విజయలక్ష్మినార్జించి రాజ్యంబును బూజ్యంబుగాఁ బరిపాలించుకొనుచుందుమో అవిజయములమై వీరస్వర్గమునలంకరించియుందుమో అది మాత్రము నిర్ణయింపఁ గలఁవాడు భగవంతుఁడొక్కఁడే" యని యేమోయింకను జెప్పఁదలంచుకొనుచున్నంతలో సభాశిబిరద్వారమున నలజడి ప్రారంభమైనది.

బాలచంద్రుఁడు వచ్చినాఁడు. త్రోవనీయమని కేకలు వేయుచున్నాఁడు. వీనిమాట వినిపించుకొనువారెవ్వరును లేరు. కొంత తడవు చూచినాఁడు. వారందఱపైనుండి యుఱికి సభలోనికిఁ జొరఁబడినాఁడు. మిత్రులతోఁగూడి రాజసముఖమున

నిలిచినాఁడు. ప్రభువరుండగు మలిదేవునకుఁ బ్రణమిల్లినాఁడు బాలుఁడగుటచే నాతనిరాక వీరవీరులందఱ కయిష్టముగనే యుండెను. రాజుఁగూడఁ దన యయిష్టమును బ్రకటించుచుఁ జెడమొగముఁ బెట్టెను. కనుమదాసు లేచినిలుచఁబడి "పసివాఁడవు. రణమనిన భీతిలేక, జనకాజ్ఞను బొందక విధించిన కార్యములెల్ల విడిచిపెట్టి స్వాతంత్ర్యమవలంభించి యిచటకు రాఁజెల్లునే?" యని మందలించసాగెను.

బాలుఁడాతని మాటలువినియు విననట్లూరకుండెను. ఇంతలో, కేతరాజాదులు బ్రహ్మనాయనినోటనుండివెలువడిన యీ మాత్రపు వాక్యములతోడనే తమ సందేశఫలితము సంతోషప్రదమైనదని సంతసించుచుఁ దమ కృతజ్ఞతను జూప మొదలుపెట్టిరి. వీరులగు వారు తమ యాయుధములకు తగినంతపని కలుగక పోయెనేయని లోలోనఁగుందసాగిరి. భీరులగువారు రణము తప్పిపోయినదేచాలునని సంబరపడుచుండిరి. సభాసదుల ముఖంబుల బాలుఁడు బాగుగాఁ బరిశీలించి చూచినాఁడు. బాలునకాగ్రహము వచ్చినది. నిర్భయమును వహించినాఁడు. ప్రభునివంకకుఁ దిరిగినాఁడు.

"రాజా! తగుదుమని యుద్ధముసేయఁ దలపెట్టి కొమ్ములు తిరిగిన వీరవరులతో రణభూమిని విడిసి చివఱకు బిఱికితనము వహించి సంధియత్నము లొనర్చుచుంటిరా? క్షాత్రతేజంబును బరిత్యజించఁ దలంచితిరా? క్షాత్రవబలగం

బును వీక్షించుసరికి మజిల నాలుబిడ్డలఁ జూడఁగల్గుదుమో లేదో యనిన సంశయము జనించినదా? స్వరాజ్యసంపాదనమునకు రిపువీరుల నుక్కడంచుట లధర్మమని తోఁచినదా? ఖడ్గంబులు మొక్కవోయినవా? బల్లెములు విరిగిపోయినవా? ఇంతదూరము రానేల? యుద్ధరంగమునఁ జొచ్చినపిమ్మట క్షాత్రవరక్తప్రవాహమున మజ్జనమాడవలయును గాని వెన్నుఁ దీయనగునా? జయాపజయంబులు దైవాధీనంబులుగా నెఱుంగరా? చచ్చినను వీరస్వర్గంబు లభియించునే? మీరిచ్చేమో వెలుగఁబెట్టుచున్నారు నా చేతులకు నింతపని దొరకెను గదా యని గంపెడంతాశచే వచ్చిన నేను వ్యర్థుఁడనై పోవలసినదేనా? ఆహా! ఏమి మీ పరాక్రమము? ఏమి మీ ధైర్యసాహసము? ఏమి మీ క్షాత్రతేజము? చాలుఁ జాలు" యని తన యిష్టమువచ్చిన రీతిగాఁ దూలనాడి యంతటితోఁ దనక్రోధానలంబు నార్పుకొనఁజాలక పోయెను. బ్రహ్మనాయనివంకఁ దిరిగెను.

"తండ్రీ! నీవుఁగూడ సంధికే సమ్మతించితివా? అది పద్మనాయకుల పౌరుషలక్షణమా? పగతురకు జంకి పలాయనమైరని లోకము నిందింపదా? జన్మమెత్తినందులకు మనకుఁగల దేశాభిమానమ్ము నుపయోగపరచి దేశారాధకులమని పేరుఁగాంచి, మన పేరులను జరిత్రాత్మకముఁ శోభించవలెను గాని నిరర్థకులమై యెందుకును గాక పోవలసినవారమా? రిపువీరుల పిల్లదనము లప్పుడే మఱపునకు వచ్చెనా? జననాశంబగునని సందియమా? కోశంబులీవిధంబుగా వట్టిపోవునని విచారమా?

సీ॥ బలిమిని యలరాజు ♦ ప్రాణమ్ముఁగొనినట్టి
పరమనీచుని మ్రింప ♦ వలదె తండ్రి
భట్టుమూర్తిని తుచ్ఛ ♦ వాక్యంబులాడిన
పలువ నాలుకఁ గోయ ♦ వలదె తండ్రి
ధర్మవిరుద్ధరా ♦ తమవారినాశంబుఁ
దలఁచిన రిపుఁగూల్ప ♦ వలదె తండ్రి
ఇంతకుమాలవా ♦ హీనురాలినిగూల్చి
తల బంతిగా నాడ ♦ వలదె తండ్రి

గీ. సంధియత్నంబు లెటువేయఁ ♦ జాలివాపు
మగపుటుకఁ దాల్చువారికి ♦ మార్గమిదియె?
వెనుకడుగు వేయుచో మన ♦ వెఱఁగుతనము
బయటపడునంచుఁ దలపోయ ♦ వలదె తండ్రి॥

ఉ॥ ఒక్కఁడఁ బోయి శాత్రవుల ♦ నుక్కడఁగింతు; "నయంబుఁ జెందుమా
రక్కఁడె యుండి పొందని వ ♦ చింపుఁడు; శత్రులపైన
గక్కరితంది నీవు కని ♦ కౌరముఁ జూపకుమయ్య; పుత్రుపై
మక్కువఁ జేసి వారలను ♦ మార్కొన నాజ్ఞనొసంగుమా వెసన్

గీ. బ్రహ్మనాయని పుత్రుని ♦ వలనఁబల్లె
నాటి సీమకుఁ బేర్వచ్చె ♦ నేటికనుచు
జగము లెల్ల నుతింపఁగా ♦ సమరమందు
జయము నార్జింతు శత్రుల ♦ సమయఁజేసి॥

విజయలక్ష్మి నార్జించెడి • విషయమందు
సవ్యసాచియయ్యెనేని నీ • యాత్మజుండు
ప్రాణములతోడ నినుఁజూడ • రాఁడటంచు
నెంచి రణకేళి సలుపఁ బం • పించుమయ్య.

తండ్రీ! యివి ప్రగల్భములనకొనెదవేమో. కావు. వీరుని వాక్యములుగానమ్ము, నీ కుమారుఁడు బాలుఁడైనను శత్రువీరులపాలిటఁ గాలుఁడని విశ్వసించి, రణరంగమున కుఱుక ననుజ్ఞనిమ్మని విన్నవించుకొనెను. కుమారుని వాక్యముల కెదురాడఁ జాలకపోయెను. ఆతని హృదయ మాలోచనయందు మగ్నమైయుండెను.

బాలుని మాట లాతని మామగారైన గండుకన్నమనీఁడతి శ్రద్ధాళువై విని లేచి "బాలచంద్రా! వారిలో వారైకమత్యతఁ గుదుర్చుకొని రణములో నిమిత్తము లేకుండ, నిష్కారణంబుగఁ గోశంబులు నట్టిపోకుండ, నిరపరాధులగు పెక్కుమంది యోధులు మడియకుండ శాంతముగఁ గాలంబుఁ బుచ్చవలయునని పెద్దలెందఱో యోచించుచుండ నీవు నీవయస్సును, నీ బలంబును గణింపకఁ బెద్దలను గాదని రణంబున కుత్సాహముఁ జూపవచ్చునా" యనెను. మామగారి నిరుత్సాహకరములగు మాటలచే బాలచంద్రునకధికాగ్రహము వచ్చినది.

ఇట్టి స్థితిలోనే యనపోతుమరణవార్తను దెచ్చిన మాడచి వచ్చినది. తాఁ దెచ్చిన లేఖ బాలునకొసంగినది.

జన్నిద మానవాలుగ నొసఁగెను. బాలుఁడా లేఖఁ జదివినాఁడు. "హా మిత్రమా!" యని యార్చి నేలపైఁ బడియెను. ఆచటనున్న వారందఱీతం డిట్లగుటకుఁ గారణమేమని విచారార్ణవనిమగ్నులై చూచుచున్నారు. పరిచారకుల శైత్యోపచారముల వలన బాలుఁడు లేచికూర్చుండి "సఖా! నావియోగమును సైరింపలేక జీవములనే విడిచితివా! నేనెట్టి నిర్దయస్వాంతుఁడనైపోతిని? మిత్రమా! అజ్ఞుఁడనై, జనకంటకుఁడనై ప్రవర్తించిన దినములలోనింత జ్ఞానమును బ్రసాదించిన మహానుభావుఁడవు. బుద్ధిశాలివి. నీతికోవిదుఁడవు. ఋజుమార్గప్రవర్తకుఁడవు. అట్టిపరమమిత్రుని నిన్నుఁ గోల్పోయి జీవచ్ఛవము భాతి నీ ప్రపంచమున జీవించవలయుఁగాఁబోలు. ఓ హతవిధీ! కళంకచారిత్రులై, పరమదౌర్భాగ్యులై చరించువారెందఱో యుండ నీ తెలివితేటల నెల్లఁ బరమపవిత్రునిపై, లోకోపకారపారీణునిపైఁ జూపితివా? అయ్యో! నాకికఁ గర్తవ్యమేమి? ఈ మిత్రవియోగబాధను నే నేగతి భరించఁగల" నని యనేక విధంబుల విలపించుచుండ నచటనున్న వారందఱాతని విచారకారణమెఱింగి, తగురీతి నోదార్చిరి.

తాత్కాలితముగ వాని విచారమును నివారింపఁగల్గినను, నాగ్రహమును మాత్రము వారింపఁజాలరైరి. నాగమ్మ యొనర్చిన దుర్ణయములమూలమునం గదా తన కిట్టి మిత్రవియోగబాధ కలిగినదని యత్యంత యాగ్రహము

వచ్చినది. మామగారి మాటలు పిఱికితనమును వెల్లడించున్నవి. రయంబున లేచి నిలువఁబడియెను:

"భీరులగువారిట్టులనే మాటలాడెదరు. వారికి ప్రాణములనినతీపి. పౌరుషహీనమగు జీవనమునే వారు వాంఛింతురు. శాత్రవులకు దోసిలొగ్గెదరు. వీరందఱు ప్రభువిశ్వాసపరాయణులఁట. శాత్రవుల విషప్రయోగములు, కుటిలాలోచనములు, యీర్ష్యాస్వభావములు, సమర సన్నాహములు మీయంతరాత్మలయం దుద్రేకమును గలిగించుట లేదుకాఁబోలు. పాపము. మీరిచ్చటనే యుండుఁడు. సంధి యత్నములఁ జేయుచుండుఁడు. మీసంధి పత్రము పూర్తికాకమున్నే, మీ సభాసమావేశమును విరమింపక పూర్వమే శాత్రవవంశనిర్మూలనమొనర్చి వచ్చెదనులెండు. ఆవీరులకే నొక్కఁడఁ జాలు" నని మేఘగంభీరవాక్యములతోఁ బలికి శాత్రవులపై కుఱుక బయలుదేరుచుండెను.

తన కుమారుని రోషపూరిత వాక్యములు బ్రహ్మనాయనికిఁ గూడ కొంతయుద్రేకము కలిగించినవి. సంధి నొనరించుటవల్ల విముఖుఁడయ్యెను. కోటకేతరాజాదులతో సంధి పొసఁగనేరదని విస్పష్టముగాఁ జెప్పివైచెను. కేత రాజు బాలచంద్రుని నెట్టులైనను శాంతింపఁ జేయవలయునని విశ్వప్రయత్నము లొనర్చెను గాని కార్యము లేకపోయెను. పాపమేఁ కేమి చేయఁగలఁడు. మలిదేవభూపతి

యొక్కయు, బ్రహ్మనాయనియొక్కయు, పెద్దలయొక్కయు సెలవుఁబొంది రాయబారవర్గముతో సభాభవనము నుండి వెడలెను.

౧౫

సభాసమావేశమంతటితో ముగించి యీ పదికేన్నఁడును సమరప్రదేశ మెట్లుండునో వీక్షించి యెఱుంగని బాలునకారాత్రి బ్రహ్మనాయఁడు రణనీతి నుపదేశించెను. మఱునాఁడుదయ ముభయపక్షములవారును తమ తమ యాయుధములతోడను, నానావిధవాద్యములతోడను, రథ గజ తురగాది వాహనంబులతోడను, రణభూమికరుగుటకు సన్నాహపడుచున్నారు. బాలుఁడును యోధవరులతో పాటుగ రణరంగమునకుఱుక సంసిద్ధుఁడగుచున్నాఁడు. తన మిత్రవరులను దొందరించుచున్నాడు. తన నిజమనోరథంబును వెల్లడించుచున్నాఁడు. వీరవరులకుత్సాహముఁ గల్గించుచున్నాఁడు. వీని తొందరపాటును, సాహసంబును బ్రహ్మనాయఁడు చూచి కొంతవఱకు శాంతించునట్లుగ మందలించుచు యుద్ధరంగతత్వములను నుపదేశించుచున్నాఁడు. తండ్రిగారొసఁగిన హితోపదేశంబుల నన్నిఁటి నతిశ్రద్ధాళుఁడై యాలకించెను. బ్రహ్మనాయఁడు పరివారయుతుఁడై రణరంగమునకరిగెను. ఎదుటి పక్షమువారును సిద్ధమైరి.

రణము ప్రారంభమయ్యెను. బాలుఁడు శాత్రవదళం
బుపైకి విజృంభించెను. నలగాముని పక్షమువారిలో నొక
యోధుఁడు గజారూఢుఁడై వీని కెదురయ్యెను. పోలికయందు
భేదములేకుండుటచేఁ గాఁబోలు నతఁడే నరసింగభూపతియని
భ్రమించి తొలుదొల్త నాగజశిరంబును వధించెను. పాపము
గజారూఢుఁడైయున్న నాయోధుఁడు క్రిందికొరిగెను. బాలుఁ
డు చివాలున వాని శిరంబుఁ దెగనేసి, యాశిరంబుఁ జేతఁగొని,
తనపక్షము వారికత వీనివధతోఁ దీఱిపోయినదని సంత
సించుచు బ్రహ్మనాయని యొద్దకుఁ బరువెత్తెను. బ్రహ్మనా
యఁడూరకలేఁడు. అతఁడును రణకార్యమును నిర్వహించుచు
న్నాఁడు. బాలచంద్రుఁడు "తండ్రీ ! మనకు పరమశత్రుం
డగు నరసింగుని శిరంబిదిగో" నని చూపెను. తండ్రి
చూచి కాదనెను. ఆ శిరంబు నచ్చటనే పారవైచి మఱల
రణరంగంబునకురికెను. ఈతడవ నిజముగా నరసింగుఁడెదుర
య్యెను. బాలుని వీరవిహార మవలోకించుచుండిన శాత్రవ
వర్గములోఁ జాలమంది పలాయనముకాఁజొచ్చిరి. నరసిం
గుఁడు వారిని "ఓ పరిజనములారా ! పగతురకు జంకి పలా
యనం బగుచుండిరా ! నరసింగుఁడు మీ వెనువెంటఁ జరించు
చుండ మీకేటిభయము? మఱలుఁడు మఱలుఁ" డని హెచ్చ
రించుచుండెను. వాని హెచ్చరింపులు నాలించి మఱల
నుత్సాహమునుజెంది వెనుకకు దిరిగివచ్చి రణమొనర్చుచోడం

గిరి. నలగాముని పక్షమువారిలోఁ జాలమంది బాలుని ఖడ్గ
మున కెఱకైరి. తమ బలంబు క్షీణించుటనుగాంచి నర
సింగుఁడు బాలునిపైకి జృంభించెనుగాని పాపమాతని శిరంబు
బాలునిచే వధింపబడియెను. బ్రహ్మనాయనివంక వారు నర
సింగుని మరణమునకు సంతసించుచు బాలుని స్తోత్రమొనర్ప
సాగిరి. బాలుఁడు నరసింగుని శిరంబునుగొని మరల బ్రహ్మనా
యుని యొద్దకరిగెను. "తండ్రీ యీతడవ నిజముగా నరసింగుని
శిరంబు దెచ్చితి" నని చెప్పెను.

బ్రహ్మనాయనికాగ్రహము వచ్చినది. "ఓరీ! కఠిన
హృదయా! ప్రభునిశిరంబు వధించి నామెప్పుల నందుటకై
వచ్చితివా? మనపరాక్రమముఁ దొలుదొల్త భూపతుల మెడనా
నాపించుట? ఎంతటి సాహసకార్యమునకుపక్రమించితివి ?
ఇన్ని దినంబులనుండి వారి యుప్పుఁ బులుసుఁ దిని చివ
రకు వారినే మనచేతులతో వధించినందులకు లోకమెంత
దూఱునో యెఱుంగవా ? నేఁ జెప్పిన రణనీతి యంత
యు నిదియేనా ? చాలుఁ జాలు. వంశమునకుఁ బేరుఁ దెచ్చి
తి" వనియింక నేమేమో యనఁ దలచు చున్నంతలోనే
బాలుండాగ్రహోదగ్రహవిగ్రహుండై "ఏమీ! లోకము
దూఱునా ! లోకము దూఱునా ! రణరంగమున నడుగుపెట్టిన
వెనుక, వీరు శాత్రవులని నిర్ధారణమైన వెనుక, నొరలనుండి ఖడ్గం
బులుపైకిఁ బెఱుకఁబడిన వెనుక, నుభయ పక్షంబుల యం

దును వీరవరులు గొందఱు మడసిన వెనుక—వారువీరను తారతమ్యముల నెంచుటకువీలుండునా? మొగమోటములుండునా! చేఁజిక్కినచో వారు మాత్రము మనలవిడతురా? పగసాధించి మీయందఱకు శ్రమవాపితినని సంతసించి విజయోత్సాహంబుల నేయింపక మీఁదుమిక్కిలి నాపై నాగ్రహించుటయా? ఆహా! పెద్దవాఁడవనియుఁ దంత్రివనియు గౌరవముంచినందులకు నందఱిలో నన్నవమానింతువా! కోడిపందెములను మిషనొండుఁ గల్పించ బొమ్మవలె నాడించిన యొకయాడుదాని మోసమునకుఁజిక్కి యోడి నీడను హాయిగాఁగూర్చుండియున్న ప్రభువరులను ప్రవాసముకొఱకుఁ దెచ్చి యింతచేసిననీవు నిన్ను నిందించుకొనవలయునా? నన్నునిందించవలయునా? కానిండు. జరిగిన దేమో జరిగినది. ఇంకమీమాటలను లక్ష్యపెట్టవలసిన యవసరములేదు. కదనరంగమునకుఱికెద. మాకు హెచ్చుతగ్గులు లేవు. అడ్డుపడినవారి హతమొనర్చుటయే నా మతము. ఈతడవ రణపర్యవసానము తేలువఱకు నీకును నాకును జూపులే లేవని నమ్ము'' మని బలికిమఱలఁ దంత్రిగారి ప్రత్యుత్తరము నాలించకుండఁగనే సమరప్రదేశమున కరిగెను. ఆకలిఁగొన్న సింగంబుచందంబున నాలంబునఁజొచ్చి రిపులనంగఱఁ జిందరవందరఁ గావించుచుండఁ బద్మవ్యూహంబున నభిమన్యుని హతునిఁ గావించినటులఁబదుగురేకమై ద్రోఁగపోటున బాలుని వధించిరి.

ఈ వార్త నిముసకాలములో రణభూమియంతయు వ్యాపించినది. బ్రహ్మనాయనికిఁగూడ తెలిసినది. కుమారుని మృతివార్త నాలించినంతనే యాతఁడస్త్రసన్న్యాసము గావించెను. ఇరుపక్షములయందును గొలఁదిమంది మాత్రమే మిగిలిరి. వారిలో నలగామఁడును, నాయకురాలును, బ్రహ్మనాయఁడును కేతరాజును, కనుమదాసుఁడును గలరు.

ఈ రణంబునకుఁ గారణభూతురాలైనట్టియు, మొదటి నుండియు నీర్ష్యావేశురాలై తన జీవితమును గడపినట్టియు నాయకురాలిపైఁ గనుమదాసునకుఁ గసుఁపు మంట తీరలేదు. అందుచే నతఁడు నాయకురాలిఁ జాలవరఁ బోక చివఱకామెను బంధించివైచెను.

నాయకురాలిని బంధించిరను వార్త నలగామునకుఁ దెలిసినతోడనే బ్రహ్మనాయనిపై మఱింత ద్వేషించి రోషంబున రెట్టించుకొని నలుముఖంబులకుఁ దగిన యోధులనంపెను. కాని బ్రహ్మనాయఁ డీసరకే యీవిషయమెఱిఁగినవాఁడగుటచే నితండుకూడ యోధానుయోధులగు పేర్నినొక వైపునను, గండుకన్నమనాయని మఱియొక వైపునను, దామనాయుని వేరొక వైపునను నియమించియుండెను. నాలుగవవంక నియమింపఁబడిన కనుమదాసుఁడా దిక్కున రణంబొనర్చుచుండుటయే గాక సర్వసేనాధిపత్యమును కూడ వహించియుండుటచే నలగామునియాటలుసాగిరా

లేదు. వారి ద్వేషమువ్వునకుఁ గొఱఁగాకపోయెను. తనసేన పూర్తిగా నోడిపోయెను: బ్రహ్మనాయునిపక్షము వారిలోఁ గూడ ననేకులుమ్రగ్గిరి—

౧౬

నలగాముండు యుద్ధవిముఖుఁడై శిబిరంబునఁ బ్రవేశించెను. బ్రహ్మనాయఁడీకేమి సేయఁగలఁడు? ఈతఁడుఁగూడ శిబిరముఁజేరి యేకాంతముగఁ గూర్చుండి, "ఆహా! కాలమహిమ! ప్రిభువనసుండగు మలిదేవభూపతిని, వాని సోదరుండగు పినమల్లదేవుని, పరాక్రమాన్వితుండగు తనయుని, బెక్కుమంది యోధవరులను రణభూమికి బలిగ నర్పించుకొని నేనను; నిజసోదరులను, వీరవరులనేకమందిని వీరస్వర్గమున కనిపి నలగాముండును యూడఁగొట్టఁబడిన నాగటిదుంపలవలె, శనగలుతిని చేతులఁ గడిగికొన్నవానిచందమున నుంటిమి. యుద్ధాభిలాషమహాపకారిసుమా, నామాటవిని రణోద్దేశము నుండి మఱలుఁడని ఎన్ని విధంబులుగనో తెలియపరుప వినక నీ ఘోరసంగ్రామమును గల్పించి యింతటి చేటునకు నలగాముండు కారణభూతుండయ్యె. అయ్యో! అసంఖ్యాకులగు యోధులు తమ యప్రతిమానశౌర్యములఁ జాటిరి.

కదనప్రదేశము పీనుఁగులతో విలసిల్లుచున్నది. రక్తమేఱుగాఁబారుచున్నది. ఘూక, కాక, గృధ్రములు పంక్తులు తీరిచి తృప్తిఁదీఱవిందులుజేసికొనుచున్నవి. భూత, పిశాచముల

కత్తలంబు నివాసయోగ్యమైపోయినది. అక్కటా! ఈఘోరరణమునుగూర్చి, మాచేతలనుగూర్చి ముందుకవులు విపరీతవర్ణనములనొనర్చి భారతదేశమునఁ బ్రచారమొనరింతురో? ఎందరు చరిత్రకారులు మా దురాగతములను దమగ్రంథములయందు గ్రంథస్తమొనరింతురో? భారతీయులీకథను విని యేమిగాఁదలంతురో? ఐకమత్యాభిమానములులేక, స్వసోదరులు గలహించి, స్వజనమును, బరజనమును రణభూమికర్పించి, యిహపరంబులరెంటికిని జెడిరని దూరుదురుకాఁబోలు. ఇట్టి హింసలుచేయుటకు వారి చేతులెట్లువచ్చినవోయని నిందింతురుకాఁబోలు? శ్రీకృష్ణభగవానుని గీతల నిరంతరమును బఠించు బ్రహ్మనాయఁడు, నిష్కామకర్మయోగమును బూర్తిగా నెఱింగియుండియు నిట్టి దారుణకార్యములకొడిఁగట్టుకొనెనే యని పరిహాసింతురుకాఁబోలు. నాయకురాలిమాత్సర్యమువలన, నా పేరుబైటకు రావలసినదినమువచ్చినది. శీలమువారి వంశమునకుఁగళంకముఁ గూర్చితిననెడి . యపనింద మోయవలసిన కాలమువచ్చినది: వారివారినడతలను సవరణల నొనర్పవలెన నెడియాశయముతో: శక్తివంచనలేని యత్నంబుల నెన్నిసల్పితినో పరాత్పరుం డెఱుంగఁడా? విధినిర్ణయ మిట్టులుండ నెవరేమి సేయఁగలరు!" అని విచారించుకొనుచుండెను. ఆ సమయమునకే కనుమదాసు బంధితురాలైయున్న నాయకురాలిని తీసికొనివచ్చి యెదుటనిలువఁబెట్టెను. నాయకురాలియవస్థఁజూ

డఁగనే బ్రహ్మనాయనికి జాలికలిగెను. దాక్షిణ్యరాహిత్య సూత్రముల నాచరణలోఁబెట్టఁగలిగిన మహానుభావుఁడయ్యును బ్రహ్మనాయఁడు కాలకర్మవశంబున ఘోరాహవంబునఁ గాలిడవలసివచ్చె. అట్లైనను దయాబీజ మాతనివిడువనేలేదు. కావుననే కనుమదాసునితో "కుమారా! వెంటనే యీమెను బంధములనుండి తప్పింపు"మనెను. కనుమదాసుఁడట్లు లొనర్చెను:- "అమ్మా! మా కనుమదాసు నీయెడల మహాపరాధము గావించినాఁడు. నీయొక్క యున్నతాశయము గ్రహింపలేకపోయినాఁడు. ఆ యపరాధము నాయదిగాభావించి క్షమింపవేఁడెద. తల్లీ! నీకు నమస్కార"మని వినయపూర్వకముగాఁ బ్రార్థించెను. ఆతనివినయసంపదయే యామెకుఁ దలవంపు తెచ్చినది. పశ్చాత్తాపమును గలుగఁజేసినది. ఆహా! అహింసావ్రతానుష్ఠానప్రభావము! నాగాంబ బ్రహ్మనాయని పాదంబులపై వ్రాలినది. "మహానుభావా! నాయంతటి యవివేకురాలు, నాయట్టి దుర్మార్గురాలీ ధరాతలంబున నుండఁబోదని యిప్పుడు గ్రహింపఁగల్గితిని. తమ హృదయపంకజ మిట్టి ప్రభవాన్వితమైనదనియు నిప్పుడే యెఱుంగఁగలిగితిని. నేను నిక్కముగా మత్సరగ్రస్తురాలనే. గుణములచేత, చేతలచేత నీ విట్టిదానవని యనిపించుకొమ్మని విధాత నాముఖంబున మూఁడుపంక్తులు వ్రాయ నాబుద్ధి మఱియొకవిధంబుగాఁ బ్రసరించఁగలదా? పరిశుద్ధమగు హృదయమునుగలిగి తమరిని దర్శించినంతనే పాప

పుంజములు పటాపంచలై పోఁగలవు. దీనదయాళూ! మీయెడల నన్నివిధంబుల దోషురాలనగుటచే శిరంబు నెత్తఁజాలకున్నాను. ఈపాపిష్ఠురాలింక నేని బుద్ధిఁగలిగి జీవించు తెఱంగాలోచించి కరుణించవలయునని వేఁడెను. "అమ్మా! కర్మసూత్రమును నడిపించితీరవలయును గాని దాని నెదుర్కొన నేఱికిని దరంబుకాదు. గతంబునంతను మఱచిపొమ్ము. కర్తవ్యమును విచారించుకొనవలయు" నని సమాధానమొసంగి, బ్రహ్మనాయఁడు కనుమదాసుని వైపునకుఁ దిరిగెను. "కుమారా!

కం॥ ఉపకారికి నుపకారము
విపరీతముకాదు సేయ • వివరింపంగా,
నపకారికి నుపకారము
నెపమెన్నక జేయువాఁడె • నేర్పరి"

యని యార్యులు వచించిన వాక్యములు వినలేదా? అర్జునునకుఁ గృష్ణుండీ రహస్యమును గీతలమూలమున నెఱింగింపలేదా? ఆ గీతలే మన భారతదేశమునకుఁ బ్రామాణికములు కాలేదా? దయాసత్యశౌచముల ననుష్ఠించు మానవుఁడే లోకమున మానవులలోఁ బరిగణింపఁబడును. ఇతరులట్టులఁ బరిగణింపఁబడరు. మనకీ నాగాంబ శత్రురాలా? నీవొనర్చిన కార్యము నింద్యనీయమైనది. కావున నా మాటలయం దువిశ్వాసము గలవాఁడవైతివేని, యీమెవలన శరణంబునందు"మని బలికె. కనుమదాసుఁ డట్టులొనర్చెను. ఈసమ

సమయమునందే కోటకేతుని సహాయముతో నలగాముండు ప్రవేశించెను. బ్రహ్మనాయునికి నమస్కరించెను. ఆతఁడు లేచి నిలువఁబడి కౌఁగిలించుకొని కన్నీరుపిడిచెను. "మహానుభావా! నీయట్టి క్షమాగుణసంపన్నులరు లేరని యెఱింగియుండియు, మజ్జనకునినాటనుండియు మాయెడల భక్తివిశ్వాసములుగలవారై యుండిరనియు, దౌర్జన్యరాహిత్యసూత్రాచరణానుభవసీయు లనియు, దైవభక్తిశిఖామణులనియుఁ దెలిసియుండియు మూర్ఖుండనై ప్రవర్తించి యిట్టిదశకువచ్చితిని. స్వసోదరులయెడఁ గక్షవహించి, తమయెడ నింతింతనరాని వంచనలఁదలపెట్టి, దయాసత్యశౌచముల వర్జించి ప్రవర్తించి, చివఱకన్నివిధంబుల భ్రష్టుఁడనై సిగ్గుబిడియములవర్జించి తమచరణసన్నిధికివచ్చియుంటిని. నన్నేమిగానొనర్చినను సరియే" యని ప్రార్థించెను. వాని ప్రార్థనమున కనుకూలముగనే కేతరాజు "దేవా! ధర్మసంస్థాపనాచార్యులరగు దేవర కేను నూతనముగ విన్నవింపఁదగినదేదియులేదు. కడచిపోయిన విషయంబుల జ్ఞప్తికిఁదెచ్చి మీ మనంబును నొప్పించుటకును దలఁపూనియుండలేదు. పరిస్థితులీ విధముగనున్నయవి. రాజ్యమరాజకముగాకుండ నెప్పటివలె విలసిల్లునటులఁ జేయవలసిన భారము మీయందున్నది. ఇదియే నావిన్నపమ"ని విన్నవించెను. "కళ్యాణపురాధీశ్వరా! ఇహలోకవిషయముల నన్నియుఁ బరిత్యజించి పరలోకసుఖంబులకై పాటుపడవలెననెడి భ్రాంతి

కలిగి యేపర్వతప్రాంతమునందైన విశ్రాంతిగఁ గూర్చుండి శ్రీమన్నారాయణచరణారవిందంబుల భజించుకొన నరుగనుద్యుక్తుండనై యున్న నే నిట్టి తరుణమున నేమియొనర్పఁగలను? ఇంతియఁగాక నింతవరకు నా వైష్ణవమతప్రచారము పూర్తి కానేలేదు. ఆ సంకల్పమును నీడేర్చుకొనుటకే కొంతకాలము పట్టఁగలదు. ఆ యుద్యమమును విరమించుకొని మరల రాజకీయవాతావరణమునఁ బ్రవేశించుట నాకుఁ దగవా" యని సమాధానమొసంగెను. బ్రహ్మనాయుని సమాధానము నలగాముని హృదయమునుగూడ మార్చివైచినది. ఆతండును రాజ్యస్వీకారముపట్ల విముఖుఁడై బ్రహ్మనాయుని యనుచరుఁడై యుండనుద్దేశించినటులఁ దెలిపెను. బ్రహ్మనాయఁడు కొంతవడి యోజించెను. ఆతనికిఁగూడ రాజ్యమరాజకముగానుంచుట కిష్టములేకపోయినది. అందుచే వైష్ణవమతప్రచారమునకు మంత్రిపదవి చాలవఱకు సహాయకారికాఁగలదని తలంచి నలగాముని పలనాటిసీమకంతకును బ్రభునిగానొనర్చి తాను మంత్రియై మరలఁ బరిపాలనమునకుఁ దొడంగెను. బ్రహ్మనాయఁడు నాయకురాలికోరికె నన్యథాఁ జేయక నామెను శైవమత ప్రచారమునకై వదలుచు "నమ్మా! మన దేశము జాతిమత కక్షలవలననే పాడయిపోవుచున్నది. ఆచారములనేకవిధములుగ నుండవచ్చును. తమ మతప్రచారముకొఱకు పాటుపడుట దోసముకాదు. కాని యన్యమతములవారిపైఁ

గఁ బవహించి యైకమత్యమును నశింపఁజేసికొని దేశానర్థదాయకములగు దుష్కర్మముల కొడిఁగట్టుకొనుట మహాపాతకహేతువు. అంగువలనఁ గలిగెడిలాభము పూజ్యమని మనమిప్పుడు స్వానుభవముగా నెఱింగియున్నారము. తల్లీ! నీకింకఁ జెప్పవలసిన దేమున్నది? నీ విచ్చోనుండియే జీవితమును గడపుకొనవలెనని మే మాశించుచున్నాము. అటులఁగాక మఱొక్కచోట నుండవలయునని తలంచినచో నదియును మాకు సమ్మతమే. ఎచటనున్నను మాక్షేమమును విచారించుచు మీరు మా శ్రేయము నభిలషించుచు మాకు మీదర్శనభాగ్యంబును దఱచుగాఁ గలుగజేయ నర్థించుచున్నా"మని విన్నవింప నామె యాతని విన్నపంబునకుఁ దనసమ్మతి నెఱింగించి యచ్చోట నుండి వెడలిపోయెను. యుద్ధసహాయార్థముగ విచ్చేసినవారిలో జీవించినవారిఁ దగురీతిని గౌరవించి వారిని వీడ్కొల్పెను.


బ్రహ్మనాయఁడు వైష్ణవమతావలంబకుఁడు. తనమతమును బలునాటిసీమ కంతకును వ్యాపింపఁజేసినవాఁడు. జాతిమతవిచక్షణలేక మానవజాతినంతను సమభావంబునఁ జూచినవాఁడు. అగ్రవర్ణములవారమని చెప్పుకొనుచున్నవారిచే హీనముగఁ జూడఁబడుచున్న పంచమసోదరులనుగూడ నన్నివిధంబుల నాదరించి సభాస్థలంబులందునను గూడ సమానగౌరవమును బ్రసాదించినవాఁడు. సకలవర్ణంబులవారితో నేకపంక్తిని విందులనారగించినవాఁడు. అమ్మహనీయుఁడు సంఘసంస్కర్త

యై నిరాడంబరప్రవర్తనముచేఁ బ్రస్తుతకాలపు సంఘసంస్కర్తలకును, దేశబంధువులకును నాదర్శప్రాయుఁడై విలసిల్లెననుటకు సందియములేదు. నాగాంబ శైవమతావలంబకురాలగుటచేతనే బ్రహ్మనాయనిపై ద్వేషించినది. కత్తిఁగట్టినది. కుట్రఁబన్నినది. వీరవిహారము సల్పినది. క్రోధమే ప్రధానముగఁ జూచుకొని ప్రవర్తించినది నాయకురాలు. సహనమునే బరమావధిగ నమ్ముకొనినవాఁడు బ్రహ్మనాయఁడు. సహనమతావలంబకులు తాత్కాలికముగ దౌర్జన్యపూరితులచెయ్వులకుఁ దలయొగ్గవలసివచ్చినను జివఱకు విజయలక్ష్మి సహనసత్యశౌచములు ననుష్ఠించువారినే వరించునని మనకీ కథాసారము తెలుపుచున్నది.

కవిసార్వభౌముఁడని విఖ్యాతిఁబడసిన శ్రీనాథునిచేతను, మఱికొందఱివలనను ద్విపదకావ్యముగను, పద్యకావ్యముగను రచింపఁబడిన యీచరిత్ర మిప్పటికి సుమారాఱువందల వత్సరములనుండి యాంధ్రావనిలోఁ బ్రతియాంధ్రునిచేతను బఠింపఁబడుచుండుటచేఁ బల్నాటివీరులప్రతిభ యిప్పటివఱకును జెక్కుచెదరక నిలిచియున్నది. ఇఁకముందుఁగూడ చిరస్థాయిగ నిలుచునటులఁ జేయుభారమును వహించుట మనకు విధియై యున్నది. పలునాటిసీమ ప్రజలిప్పటికిని బ్రహ్మనాయఁడు విష్ణ్వంశసంభూతుఁడని విశ్వసించుటయేగాక నింకను జీవించియున్నాఁడనియుఁ దపోనిష్ఠానపరుండై జరియించుచుండె

ననియు వాకొనుచుం గారెమపూడి సమీపముననున్న గుత్తి కొండబిలమును జూపెదరు. ప్రతికార్తీకమాసమునందు వీరారాధనమను పేర నొక యుత్సవమును జేసెదరు. ఆయుత్సవమొక్క పల్నాటిసీమ వాసులనేగాక తత్సమీపగ్రామవాసులనేకులను నాకర్షించుచున్నది. అందు యుద్ధాహ్వానపత్రికలు నడపుట, రాచగావు, రాయబారము, రణబలి మొదలు గాంగల ప్రదర్శనములు ప్రదర్శనీయములై తనరారుచున్నది.

(సమాప్తము.)



పాఠశాలల కుపయుక్తములగు గ్రంథములు

(మా స్వంత ప్రచురణములు.)

1. శ్రీరామచరిత్రము. ([illegible]) [illegible] 0—[illegible]—0
2. శ్రీకృష్ణచరిత్రము. 0—8—0
3. అహల్య. 0—3—0
4. ధ్రువోపాఖ్యానము. 0—[illegible]—0
5. [illegible]పాఖ్యానము. 0—[illegible]—0
6. అంబరీషము. 0—2—0
7. [illegible] 0—4—0
8. [illegible] 0—[illegible]—0
9. భాగవత కథా[illegible]ములు. 0—[illegible]—0
10. [illegible] చరిత్రము. 0—[illegible]—0

[illegible] వర్తమానములు. [illegible] పుస్తకములు, [illegible]ములు [illegible] మా [illegible] లభించును.

వలయువారు:—

[illegible]

[illegible]

[illegible] (పశ్చిమ గోదావరి జిల్లా)

END OF
TITLE